సూర్య 19వ వసంతంలోకి ...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

గురువారం | 25 డిసెంబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 65
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, పుష్య మాసం శుక్లపక్షం పంచమి ఉ.10.42, శతభిషం తె.6.18, వర్జ్యం మ.1.27 నుంచి 3.03 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.59 నుంచి 10.43 వరకు తిరిగి మ.2.23 నుంచి 3.07 వరకు



3 లో

## సంక్రాంతికి 70 అన్న క్యాంటీన్లతో
# 'వెల్ఫేర్ రీ-లాంచ్'

**పట్టణాలకే పరిమితం కాదు..**
**పేదల భోజనం గ్రామాల దాకా!**

పేదలకు తక్కువ ధరకే నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభమైన అన్న క్యాంటీన్ల పథకం ఇప్పుడు మరో కీలక దశకు చేరుకుంది. పట్టణాల్లో విజయవంతంగా కొనసాగుతున్న ఈ పథకాన్ని గ్రామీణ ప్రాంతాలకు విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సంక్రాంతి పండుగను లక్ష్యంగా పెట్టుకుని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో ఒకేసారి 70 కొత్త అన్న క్యాంటీన్లు ప్రారంభించేందుకు కసరత్తు చేస్తోంది. జనవరి 10లోగా నిర్మాణ పనులు పూర్తిచేసి, జనవరి 13 నుంచి 15 మధ్యలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు భావిస్తున్నారు.

## కేసీఆర్ చరిత్ర
# ఇక ఖతం



2 లో

- కొడంగల్ సాక్షిగా సీఎం రేవంత్ శపథం
- నూతన సంవత్సరంలో గ్రామాలకు సీఎం వరాల జల్లు
- నారాయణపేట జిల్లా కోస్గిలో సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమానికి హాజరైన సీఎం
- గ్రామాలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు ఇస్తామని వెల్లడి కొడంగల్ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ

కొడంగల్ వేదికగా తెలంగాణ రాజకీయాల్లో మరోసారి వేడి రాజుకుంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ఘాటు వ్యాఖ్యలు చేశారు. 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే తన లక్ష్యమని, కేసీఆర్ ఇక రాజకీయంగా కోలుకోవడం అసాధ్యమని ఆయన సవాల్ విసురుతూ శపథం చేశారు.100కి పైగా సీట్లు సాధిస్తాం..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భవిష్యత్తు ఎన్నికలపై స్పష్టమైన అంచనాతో సవాల్ విసిరారు. ఒకవేళ 2029లో ప్రస్తుతమున్న 119 నియోజకవర్గాలకే ఎన్నికలు జరిగితే, కాంగ్రెస్‌ను 87 సీట్లతో అధికారంలోకి తీసుకొస్తానని ధీమా వ్యక్తం చేశారు.



5 లో

# నష్టాల్లో స్టాక్ మార్కెట్ సూచీలు

- 116.14 పాయింట్ల నష్టంతో సెన్సెక్స్ 35.05 పాయింట్ల నష్టంతో నిఫ్టీ
- నేడు క్రిస్మస్ సందర్భంగా గురువారం మార్కెట్లకు సెలవు



6 లో

# యూనస్ మెడకు చుట్టుకున్న హాదీ హత్య..

- పారిపోవడం తప్పదంటూ హెచ్చరికలు
- హసీనాపై నిషేధం విధింపుపై అమెరికా ఆగ్రహం
- బంగ్లాదేశ్‌లో కొనసాగుతూనే ఉన్న ఉద్రిక్త పరిస్థితులు



6 లో

# 'ముంబయి మేయర్ పీఠం మాదే'

- 20 ఏళ్ల తర్వాత ఏకమైన ఠాక్రే సోదరులు
- మున్సిపల్ ఎన్నికల్లో కూటమిగా పోటీచేయనున్న శివసేన, ఎంఎన్ఎస్
- బాల్ ఠాక్రే సమాధి వద్ద నివాళులు అర్పించిన ఠాక్రే సోదరులు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్‌ను
# ఆదర్శంగా తీసుకోవాలి

● దేశానికి స్ఫూర్తిగా నిలిచిన నేత వాజ్ పాయ్ ● ఒక్క ఓటుతో ప్రభుత్వం కూలిపోతుందని తెలిసినా తప్పు చేయలేదు ● ఆయన ఆధ్వర్యంలో దేశం ఎంతగానో అభివృద్ధి చెందింది ● ఆయన జయంతిని గ్రామ గ్రామాన నిర్వహిస్తాం ● బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు



2 లో

మన దేశానికి స్ఫూర్తిగా నిలిచిన మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి. ఈ గొప్ప సందర్భాన్ని పురస్కరించుకుని, ఈరోజు దేశవ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో దీపోత్సవం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణలో కూడా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ పాల్గొన్నారు.

## రుషికొండ పేలస్‌పై
# త్వరలోనే తుది నిర్ణయం

- ప్రజలకు ఉపయోగపడేలా, ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా వినియోగం
- మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్

రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడకుండా ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా, ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా విశాఖలోని రుషికొండ ప్యాలెస్ ను వినియోగించాలని భావిస్తున్నట్లు మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్ తెలిపారు. రుషికొండ ప్యాలెస్ ను ఎలా వినియోగించాలన్న అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ 3 భేటీ బుధవారం సచివాలయం రెండో బ్లాక్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగింది. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి వర్చువల్ గా పాల్గొన్నారు.



3 లో

## అంతా ఇంతే!




క్రిస్మస్ కానుకలిస్తా అందరికీ

## జగన్ పాలనలో
# తిరుమలలో మహాపాపాలు



3 లో

● పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది ●దేశ విదేశాల నుంచి వచ్చిన భక్తులు, హిందువులందరూ అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు ● అక్రమాలపై ప్రజలు ఇప్పుడు స్పష్టంగా అవగాహనకు వస్తున్నారు ● కూటమి ప్రభుత్వం పని తీరుపై ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తుంది ● మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానంలో అనేక అక్రమాలు, మహాపాపాలు చోటు చేసుకున్నాయని రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. బుధవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశం నిర్వహించారు.

## గ్రామీణ మహిళలకు అండగా
# ఫెడరేషన్ భవనాలు

● రూ.10 లక్షల వ్యయంతో ప్రతి గ్రామంలో మహిళా భవనాలు ● 200 గజాల్లో, 552 చదరపు అడుగుల్లో మహిళా భవనాలు గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలను గుర్తించి నిర్మాణాలు చేపట్టాలని మంత్రి సీతక్క ఆదేశాలు



2 లో

గ్రామీణ మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. స్వయం సహాయక సంఘాలు, ఫెడరేషన్‌లకు శాశ్వత వేదికగా నిలిచే భవనాల నిర్మాణానికి సవరించిన మార్గదర్శకాలను ప్రభుత్వం జారీ చేసింది. గ్రామస్థాయిలో మహిళా సంఘాల బలోపేతానికి ఇది చారిత్రాత్మక ముందడుగు అని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు.

## పది సూత్రాలే
# స్వర్ణాంధ్ర సాధనకు కీలకం

● ● సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు ప్రాధాన్యతాంశాలివే
● 20 లక్షల ఉద్యోగాల కల్పనకే మొదటి ప్రాధాన్యత
●స్వర్ణాంధ్ర-2047, 10 సూత్రాల అమలుపై నోడల్ అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష




2 లో

స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సులో భాగంగా పౌరులకు మెరుగైన సేవలు వేగంగా అందించేందుకు ప్రతీ ప్రభుత్వ శాఖ ఇండికేటర్లను సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధన కోసం రూపొందించిన పది సూత్రాలను పది మిషన్లుగా నిర్దేశించుకుని పనిచేయాలని సీఎం సూచించారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు, పది సూత్రాల అమలుపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయా శాఖల నోడల్ అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. మిషన్ ఫ్రేమ్ వర్క్ రూపకల్పన, ఆయా ప్రభుత్వ శాఖలు మెరుగైన పనితీరు కోసం ముఖ్యమైన ఇండికేటర్లను గుర్తించి వాటికి అనుగుణంగా పనిచేయాలని సీఎం సూచించారు.




# కేసీఆర్ చరిత్ర ఇక ఖతం

● కొడంగల్ సాక్షిగా సిఎం రేవంత్ శపథం ● నూతన సంవత్సరంలో గ్రామాలకు సీఎం వరాల జల్లు ● నారాయణపేట జిల్లా కోస్గిలో సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమానికి హాజరైన సీఎం ● గ్రామాలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు ఇస్తామని వెల్లడి ● కొడంగల్ దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ



హైదరాబాద్‌: కొడంగల్ వేదికగా తెలంగాణ రాజకీయాల్లో మరోసారి వేడి రాజుకుంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్‌ఎస్ పార్టీ లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ఘాటు వ్యాఖ్యలు చేశారు. 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే తన లక్ష్యమని, కేసీఆర్ ఇక రాజకీయంగా కోలుకోవడం అసాధ్యమని ఆయన సవాల్ విసురుతూ శపథం చేశారు.100కి పైగా సీట్లు సాధిస్తాం..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భవిష్యత్తు ఎన్నికలపై స్పష్టమైన అంచనాతో సవాల్ విసిరారు. ఒకవేళ 2029లో ప్రస్తుతమున్న 119 నియోజకవర్గాలకే ఎన్నికలు జరిగితే, కాంగ్రెస్‌ను 87 సీట్లతో అధికారంలోకి తీసుకొస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఒకవేళ నియోజకవర్గాల పునర్విభజన జరిగి 150 స్థానాలకు ఎన్నికలు జరిగితే.. 100కు పైగా స్థానాల్లో విజయం సాధించి తీరుతామని స్పష్టం చేశారు. 'నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం కేసీఆర్ అధికారంలోకి రావడం ఇక కలనే' అని ఆయన వ్యాఖ్యానించారు. బీఆర్‌ఎస్, కేసీఆర్ చరిత్ర ముగిసిపోయిందని కొడంగల్ సాక్షిగా రేవంత్ రెడ్డి శపథం చేశారు.

ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలికేవలం బయట విమర్శలు చేయడం కాదు.. ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. 'పది మందిని వెనకేసుకుని పొంకనాలు కొట్టుడు కాదు.. అసెంబ్లీకి రండి, ఏ అంశంపై అయినా అర్థవంతమైన చర్చ చేద్దాం' అని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన కాళేశ్వరం ప్రాజెక్టు, కృష్ణా–గోదావరి జలాల పంపిణీ, ఫోన్ ట్యాపింగ్ వంటి కీలక అంశాలపై చర్చకు తాము సిద్ధమని ప్రకటించారు.

కేటీఆర్ నీ లాగులో తొండలు విడిచి కొడతా..రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ అంశంపై రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. సొంత చెల్లెలి భర్త ఫోన్‌ను కూడా ట్యాపింగ్ చేశారని వాళ్లింటి ఆడబిడ్డే చెబుతోందని, సొంత కుటుంబానికే సమాధానం చెప్పుకోలేని కేటీఆర్ తనకు సవాల్ విసరడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. బీఆర్‌ఎస్ నేతల బెదిరింపులకు తాము భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. 'కేటీఆర్ నువ్వెంత.. నీ స్థాయి ఎంత..? ఆస్తి కోసం సొంత చెల్లిని మెడలు పట్టుకొని బయకు నెట్టేశావ్.. ఆమెకు సమాధానం చెప్పలేని వాడివి నాకు సవాల్ విసురుతవా..? నీ లాగులో తొండలు విడిచి కొడతా.. మీ నాయనను అడుగు నా గురించి చెబుతాడు. అమెరికాలో బాత్రూంలు కడిగినట్టు అనుకున్నావా.. నాతో మాట్లాడడం అంటే..' అని సీఎం రేవంత్ రెడ్డి విరుచుకపడ్డారు. బీఆర్‌ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి మండిపడుతూ.. 'తోలు తీస్తాం' అనే మాటలకు భయపడబోమని, తమ తోలు సంగతి చూసుకోకముందే ప్రజలే మీ సంగతి చూస్తారని హెచ్చరించారు. అభివృద్ధి పనుల శంకుస్థాపనలో భాగంగా కొడంగల్ పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి, తన సొంత గడ్డ మీద నుంచి కేసీఆర్ కుటుంబానికి బలమైన రాజకీయ హెచ్చరికలు జారీ చేశారు.

మరోవైపు నూతన సంవత్సరంలో పల్లెలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. గ్రామ పంచాయతీలకు యథావిధిగా వచ్చే నిధులు కాకుండా చిన్న గ్రామాలకు రూ.5లక్షలు, పెద్ద గ్రామాలకు రూ.10లక్షలు చొప్పున ముఖ్యమంత్రి నిధి నుంచి ప్రత్యేక అభివృద్ధి నిధులు(స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్) కేటాయిస్తామని ప్రకటించారు. శాసన సభ్యులు, ఎంపీలు, మంత్రులతో సంబంధం లేకుండా ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. నారాయణపేట జిల్లా కోస్గిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి నూతనంగా ఎన్నికైన సర్పంచ్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు గ్రామాల్లో సదుపాయాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సర్పంచిలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. గ్రామాల్లో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అభివృద్ధి నిధులు ఉపయోగించాలన్నారు. లకొడంగల్ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం :కొడంగల్ నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి గ్రామం, తండాకు రోడ్లు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గుడి, బడి, తాగునీరు, పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులు అందిస్తామని వెల్లడించారు. నిరుద్యోగుల కోసం ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేస్తామన్న సీఎం నూతనంగా ఎన్నికైన సర్పంచిలు గ్రామాల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా ప్రజా సేవ చేయాలని పిలుపునిచ్చారు. దేశ పునాదులు గ్రామాల్లో ఉన్నాయని గాంధీజీ చెప్పారన్న ఆయన, గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పేదలకు పథకాలు చేరినప్పుడే నిజమైన పాలన అందుబాటులోకి వస్తుందని వివరించారు. కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా నిలబెట్టిన నాయకులను అభినందించారు. ఇక్కడి సమస్యల పరిష్కారానికి తన సోదరుడు తిరుపతిరెడ్డిని అందుబాటులో ఉంచానన్నారు. ఎన్నికలు ముగిశాయి, ఇక ఎలాంటి రాజకీయాలు లేవు. ఎన్నికల్లో పోటీ చేసినప్పుడే పార్టీలు, పంథాలు ఉండాలి. తెలంగాణ రాష్ట్రానికి నాయకత్వ వహిస్తున్న మనం అందరినీ కలుపుకొని పోదాం. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల్లో ఎలాంటి సమస్యలు ఉండకూడదు'అని సీఎం అన్నారు. అందుబాటులో తిరుపతి రెడ్డి.. మౌలిక వసతులే లక్ష్యం నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కరించడానికి తన సోదరుడు తిరుపతి రెడ్డి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని సీఎం భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, తండాకు రోడ్ల సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. గుడి, బడి, తాగునీరు వంటి కనీస వసతులతో పాటు, అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్లు, రేషన్ కార్డులు అందజేస్తామని వివరించారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఇండస్ట్రియల్ పార్కులను అభివృద్ధి చేసి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని తెలిపారు.

## వృద్ధురాలికి ఇచ్చిన మాట నిలుపుకున్న పవన్

● ఇప్పటంలో డిప్యూటీసిఎం పర్యటన ● జనసేన ఆవిర్భావ సభకు భూములిచ్చిన వారి ఇళ్లు కూల్చేసిన గత సర్కార్ ● బాధితులకు ఆర్థిక సహాయం అందించిన పవన్ కళ్యాణ్



తాడేపల్లి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఇప్పటం చేరుకున్నారు. వైకాపా హయాంలో రోడ్డు విస్తరణ పేరుతో ఇప్పటంలో జనసేన కార్యకర్తల ఇళ్లు కూల్చివేశారు. జనసేన ఆవిర్భావ సభకు భూములు ఇచ్చారనే కక్షతో ఇలా చేశారనే ఆరోపణలున్నాయి. అప్పట్లో పవన్ కళ్యాణ్ ఈ గ్రామంలో పర్యటించి బాధితులకు ధైర్యం చెప్పారు. ఎన్నికల్లో గెలిచాక మళ్లీ రావాలని ఇండ్ల నాగేశ్వరమ్మ అనే వృద్ధురాలు ఆయన్ను కోరింది. ఈ నేపథ్యంలో ఆమెకు ఇచ్చిన మాట మేరకు ఇప్పటం చేరుకున్న పవన్.. నాగేశ్వరమ్మ ఇంటికి వెళ్లారు. ఆయనకు వృద్ధురాలు ఆప్యాయంగా స్వాగతం పలికారు. ఆమెను పవన్ ఆత్మీయ ఆలింగనం చేసుకుని యోగక్షేమాలు తెలుసుకున్నారు. వృద్ధురాలికి రూ.50వేలు, ఆమె మనవడి చదువుకు రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. నాగేశ్వరమ్మ కుటుంబసభ్యులతో ఆయన మాట్లాడారు. ఆమె మనవడి చదువు కోసం ప్రతి నెలా తన వేతనం నుంచి రూ.5వేలు ఇవ్వాలని పవన్ నిర్ణయించారు. అనంతరం నాగేశ్వరమ్మ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం పవన్ తమ ఇంటికి రావడం సంతోషంగా ఉందన్నారు. ఇంటికి పెద్ద కుమారుడిలా యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారని ఆమె చెప్పారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారని తెలిపారు.

## గ్రామీణ మహిళలకు అండగా ఫెడరేషన్ భవనాలు



● రూ.10 లక్షల వ్యయంతో ప్రతి గ్రామంలో మహిళా భవనాలు ● 200 గజాల్లో 552 చదరపు అడుగుల్లో మహిళా భవనాలు ● ప్రభుత్వ స్థలాలను గుర్తించి నిర్మాణాలు చేపట్టాలని మంత్రి సీతక్క ఆదేశాలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి గ్రామీణ మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. స్వయం సహాయక సంఘాలు, ఫెడరేషన్‌లకు శాశ్వత వేదికగా నిలిచే భవనాల నిర్మాణానికి సవరించిన మార్గదర్శకాలను ప్రభుత్వం జారీ చేసింది. గ్రామస్థాయిలో మహిళా సంఘాల బలోపేతానికి ఇది చారిత్రాత్మక ముందడుగు అని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గ్రామ స్థాయిలో ప్రభుత్వ భూములు అందుబాటులో ఉండటంతో గ్రామ సంస్థలు (లు), ఫెడరేషన్ల కోసం శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టాలని మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు ప్రభుత్వానికి ఎంతో కాలంగా విజ్ఞప్తి చేస్తున్న నేపథ్యంలో నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఒక్కో భవనానికి గరిష్టంగా రూ.10 లక్షల వరకు వ్యయం చేయనున్నారు. 200 గజాల్లో, కనీసం 552 చదరపు అడుగుల్లో భవనం ఉండేలా డిజైన్ సిద్ధం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ"గ్రామీణ మహిళలు కేవలం పొదుపు సంఘాలకే పరిమితం కాకుండా, స్వయం ఉపాధి, నిర్ణయాధికార కేంద్రాలుగా ఎదగాలి. అందుకే ప్రతి గ్రామంలో ఫెడరేషన్ భవనం ఉండాలి. మహిళలకు గౌరవం, భద్రత, ఆత్మవిశ్వాసం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం" అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. దశల వారిగా అన్ని గ్రామాల్లో ఫెడరేషన్ భవనాలు నిర్మించనున్నారు. అయితే గ్రామ సభ తీర్మానం ఆధారంగా ప్రతిపాదనలు మండల, జిల్లా స్థాయిల ద్వారా జిల్లా కలెక్టర్ అనుమతితో పనులు చేపట్టనున్నారు. నిర్మాణ పనులను పీఆర్ ఇంజినీరింగ్ సిబ్బంది పర్యవేక్షణలో పూర్తిచేస్తారు. ఉపాధీ హామీ నిధులతో చేపట్టే ఈ పనులకు సామాజిక తనిఖీ తప్పనిసరిగా నిర్వహించనున్నారు. భవన నిర్మాణ పనులు పూర్తైన ఆరు నెలలలోపు సోషల్ ఆడిట్ పూర్తి చేయాలని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మార్గదర్శకాలను జిల్లా కలెక్టర్లు, పీఆర్ ఆర్ డీ అధికారులు కచ్చితంగా అమలు చేసి, మహిళా సంఘాల బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేయాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.

## మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

● దేశానికి స్ఫూర్తిగా నిలిచిన నేత వాజ్ పాయ్ ● ఒక్క ఓటుతో ప్రభుత్వం కూలిపోతుందని తెలిసినా తప్పు చేయలేదు ● ఆయన ఆధ్వర్యంలో దేశం ఎంతగానో అభివృద్ధి చెందింది ● ఆయన జయంతిని గ్రామ గ్రామాన నిర్వహిస్తాం ● బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:మన దేశానికి స్ఫూర్తిగా నిలిచిన మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి. ఈ గొప్ప సందర్భాన్ని పురస్కరించుకుని, ఈరోజు దేశవ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో దీపోత్సవం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణలో కూడా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ పాల్గొన్నారు. అదేవిధంగా బిజెపి తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. కాసం వెంకటేశ్వర్లు, పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఓ.ఎస్. రెడ్డి, సీనియర్ నాయకురాలు బంగారు శృతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి 101 జయంతిని పురస్కరించుకొని ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యాలయంలో దీపోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించాం. రాష్ట్రంలోని అన్ని జిల్లా బిజెపి కార్యాలయాల్లో కూడా దీపోత్సవం జరుపుకుంటున్నాం అని అన్నారు. పార్లమెంటులో ఒక్క ఓటుతో ప్రభుత్వం కోల్పోతుందని తెలిసినా, ఇతర పార్టీలకు చెందిన ఎంపీలు కూడా మద్దతు తెలిపేందుకు సిద్ధంగా ఉన్నా వాజ్‌పేయి గారు రాజకీయంగా నైతిక విలువలకు కట్టుబడి ప్రభుత్వాన్ని తృణప్రాయంగా వదులుకున్నారు. ఒక్క ఓటుతో ప్రభుత్వాన్ని కోల్పోవడం జరిగింది. మళ్లీ నాలుగున్నర సంవత్సరాల తర్వాత ప్రజల్లోకి వెళ్లి ప్రజల మన్ననలతో ప్రధానమంత్రి అయ్యారని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా వాజ్ పేయి గారు పాటించిన రాజకీయ విలువలంటే అందరికి గౌరవం. ప్రత్యేకంగా రాజకీయాల్లో ఉన్న నాయకులు, ఎదుగుతున్న యువకులు, కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు వాజ్‌పేయి జీవితాన్ని, వారి ఆలోచనలను ప్రేరణగా తీసుకోవాలన్నారు. వాజ్ పేయి మూడు సార్లు ప్రధానమంత్రిగా పనిచేసిన వాజ్ పేయి (1996 13 రోజులు, 199899, 19992004), దేశ ఆర్థిక వ్యవస్థను ఉన్నత స్థాయికి తీసుకెళ్లే కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భారతదేశ స్వరూపాన్నే మార్చేలా నిర్ణయాలు తీసుకున్నారన్నారు. కొనసాగిస్తూ, నైతికత, దృఢనిశ్చయం, ప్రజాసేవకు కట్టుబడి ముందుకు వెళ్లే దిశలో అడుగులు వేయాలన్నారు. అనంతరం బిజెపి సీనియర్ నాయకురాలు బంగారు శృతి మీడియాతో మాట్లాడుతూ 101వ జయంతిని పురస్కరించుకుని, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి జీవితాన్ని, ఆదర్శాలను గౌరవిస్తూ, 2024 డిసెంబర్ 25 నుండి 2025 డిసెంబర్ 25 వరకు అటల్ జీ స్మృతి వర్ష్ గా దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా దేశ ఆర్థిక వ్యవస్థ ఉన్నత స్థాయికి చేరింది. భారతదేశ స్వరూపాన్ని మార్చే కీలక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. జాతీయ రహదారుల అభివృద్ధి, టెలికాం విప్లవం, కొత్త ఎయిర్‌పోర్టులు, సీ పోర్టులు– ఇవన్నీ ఆధునిక భారతదేశ అభివృద్ధిలో ఆయన స్ఫూర్తితో మైలురాళ్లుగా నిలిచాయన్నారు. వాజ్‌పేయి పాలనలో దేశవ్యాప్తంగా అభివృద్ధి వేగవంతమైంది. స్వర్ణచతుర్భుజి ప్రాజెక్టు చేపట్టి జాతీయ రహదారుల ద్వారా అన్ని రాష్ట్రాలను అనుసంధానం చేశారు. అదే దిశలో నేడు మోదీ ప్రభుత్వంలో పీఎం సడక్ యోజన వంటి అభివృద్ధి కార్యక్రమాలు అటల్ బిహారీ వాజ్ పేయి స్ఫూర్తితోనే కొనసాగుతున్న అన్నారు..భారత దేశానికి స్ఫూర్తిగా నిలిచిన అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యాలయంలో దీపోత్సవం ఘనంగా నిర్వహించబడింది. రేపు అన్ని జిల్లా కేంద్రాల్లో కార్యకర్తల సమ్మేళనాలు, వివిధ కార్యక్రమాలు జరిగేలా ఏర్పాట్లు చేయడం జరుగుతోందన్నారు. మనమంతా అటల్ జీ ఆశయాలను మనం జీవితంలో కొనసాగిస్తూ, నైతికత, దృఢనిశ్చయం, ప్రజాసేవకు కట్టుబడి ముందుకు వెళ్లే దిశలో అడుగులు వేయాలన్నారు. అనంతరం బిజెపి సీనియర్ నాయకురాలు బంగారు శృతి మీడియాతో మాట్లాడుతూ 101వ జయంతిని పురస్కరించుకుని, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి జీవితాన్ని, ఆదర్శాలను గౌరవిస్తూ, 2024 డిసెంబర్ 25 నుండి 2025 డిసెంబర్ 25 వరకు అటల్ జీ స్మృతి నిర్వహించడం జరుగుతోందన్నారు.

# పది సూత్రాలే స్వర్ణాంధ్ర సాధనకు కీలకం

● సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు ప్రాధాన్యతాంశాలివే ● 20 లక్షల ఉద్యోగాల కల్పనకే మొదటి ప్రాధాన్యత ● స్వర్ణాంధ్ర-2047,10 సూత్రాల అమలుపై నోడల్ అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సులో భాగంగా పౌరులకు మెరుగైన సేవలు వేగంగా అందించేందుకు ప్రతీ ప్రభుత్వ శాఖ ఇండికేటర్లను సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధన కోసం రూపొందించిన పది సూత్రాలను పది మిషన్లుగా నిర్దేశించుకుని పనిచేయాలని సీఎం సూచించారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు, పది సూత్రాల అమలుపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయా శాఖల నోడల్ అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. మిషన్ ఫ్రేమ్ వర్క్ రూపకల్పన, ఆయా ప్రభుత్వ శాఖలు మెరుగైన పనితీరు కోసం ముఖ్యమైన ఇండికేటర్లను గుర్తించి వాటికి అనుగుణంగా పనిచేయాలని సీఎం సూచించారు. జీరో పావర్టీ మిషన్లో భాగంగా పీ4 విధానాన్ని ముందుకు తీసుకెళ్లటంతో పాటు వాటి అమలును విజన్ మానిటరింగ్ యూనిట్ల ద్వారా పర్యవేక్షించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రతీ కుటుంబమూ సాధికారిత సాధించాలని అలాగే వ్యక్తులకు ఆర్థిక భద్రత కల్పించటమే ఈ మిషన్ ముఖ్య లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టే వివిధ సంక్షేమ పథకాల అమలుతో రాష్ట్రంలో ఉన్న దాదాపు 30 లక్షల బీపీఎల్ కుటుంబాలకు ఎంత ప్రయోజనం కలిగిందో అంచనా వేయాలని సూచించారు. పాపులేషన్ మేనేజ్మెంట్ కు సంబంధించి ఓ విధానాన్ని రూపొందించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. నైపుణ్యాలు ఉద్యోగాల కల్పన అనేది అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని సూచించారు. మొట్టమొదటి ప్రాధాన్యతగా 20 లక్షల ఉద్యోగాలను కల్పించటమే లక్ష్యంగా పని చేయాలన్నారు. నైపుణ్యం పోర్టల్ ద్వారా ఈ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో ఉంచాలని సూచించారు. పది సూత్రాలకు సంబంధించిన అంశాలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలని అన్నారు. కీలక మిషన్ గా నీటి భద్రత అంశంపైనా ప్రధానంగా దృష్టి పెట్టాలన్నారు. నీటి వనరుల సమర్థ వినియోగంతో పాటు నీటి ఆడిట్ నిర్వహించాలని సూచించారు. నీటి వినియోగంలో ఎక్కడా వివాదాలు లేకుండా చూడాలని.. రెండు తెలుగు రాష్ట్రాలూ సస్యశ్యామలంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో కరవు అనే మాట లేకుండా వరద నీటి నిర్వహణ జరగాలని సూచించారు. టెక్నాలజీ వినియోగంతో... సాగు వ్యయం తగ్గేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డిమాండ్ ఆధారిత పంటల ఉత్పత్తి, కోల్డ్ చైన్, ఫుడ్ ప్రాసెసింగ్ లాంటి అంశాలపై దృష్టి పెట్టి రైతులకు ప్రయోజనం కలిగేలా చూడాలన్నారు. రైతు ఆత్మహత్యల నివారణకు సంబంధించి కార్యాచరణ చేపట్టాలని సీఎం ఆదేశించారు.

ఇండికేటర్ల ఆధారంగా లక్ష్యాలురాష్ట్రంలో రవాణా వ్యయాన్ని గణనీయంగా తగ్గించేలా లాజిస్టిక్స్ రంగాన్ని తీర్చిదిద్దాలని సీఎం స్పష్టం చేశారు. రోడ్లు, రైలు, అంతర్గత జలరవాణా, సీ కార్గో, ఎయిర్ కార్గో లాంటి అంశాలతో పాటు కోల్డ్ చైన్ లాంటి మౌలిక సదుపాయాల కల్పనకు లాజిస్టిక్స్ మాస్టర్ ప్లాన్ రూపొందించాలన్నారు. విద్యుత్, ఇంధన వ్యయాల తగ్గించే అంశంపై కూడా దృష్టి పెట్టాలని ఉత్పత్తిదారు–వినియోగదారు అనే విధానంలో అలోచన చేయాలని సూచించారు. రాష్ట్రంలో తయారయ్యే ఉత్పత్తుల నాణ్యత అనేది కీలకమైన అంశమని ప్రాడెక్టు పర్ఫెక్షన్ తో పాటు మేడ్ ఇన్ ఆంధ్రా బ్రాండ్ ను ప్రపంచవ్యాప్తం చేసేలా స్పష్టమైన విధానం ఉండాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం అరకు కాఫీని పెద్దఎత్తున ప్రోత్సహిస్తూ బ్రాండ్ చేయగలిగామని సీఎం పేర్కొన్నారు. ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ జరిగితే మన వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యత నిర్ధారణ అవుతుందని అన్నారు. స్వచ్ఛాంధ్రలో భాగంగా సర్క్యులర్ ఎకానమీని ప్రోత్సహించటంతో పాటు గాలి, నీటి నాణ్యతల్లో అత్యున్నత ప్రమాణాలు పాటించాలన్నారు. నెట్ జీరో కాన్సెప్టు పరంగా గ్రామాలు, మండలాలు, నియోజకవర్గాలు జిల్లాలు మారాలని సీఎం దిశానిర్దేశం చేశారు. అలాగే స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి సంబంధించి కేంద్ర నిధుల్ని సమర్థంగా వినియోగించు కోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెసిడెన్షియల్ హాస్టళ్లలో ఆర్గానిక్ కూరగాయల ఉత్పత్తి చేయాలని ఆలోచన చేస్తున్నట్టు సీఎం వెల్లడించారు. పౌర సేవలు సులభంగా ప్రజలకు అందేలా ప్రభుత్వ శాఖలన్నీ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని.. ఆర్టీజీఎస్ ద్వారా సమాచారాన్ని సమన్వయం చేసుకోవాలన్నారు. విద్యాశాఖ వినియోగంలోకి తీసుకువచ్చిన తగ్గించే అంశంపై కూడా దృష్టి పెట్టాలని ఉత్పత్తిదారు–వినియోగదారు అనే విధానంలో అలోచన చేయాలని సూచించారు. రాష్ట్రంలో తయారయ్యే ఉత్పత్తుల నాణ్యత అనేది కీలకమైన అంశమని ప్రాడెక్టు పర్ఫెక్షన్ తో పాటు మేడ్ ఇన్ ఆంధ్రా బ్రాండ్ ను ప్రపంచవ్యాప్తం చేసేలా స్పష్టమైన విధానం ఉండాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం అరకు కాఫీని పెద్దఎత్తున ప్రోత్సహిస్తూ బ్రాండ్ చేయగలిగామని సీఎం పేర్కొన్నారు. ట్రేసబిలిటి, సర్టిఫికేషన్ జరిగితే మన వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యత నిర్ధారణ అవుతుందని అన్నారు.

# బీసీలకు అన్యాయం

● ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి ● ప్రభుత్వ తీరు బీసీ లను నిర్లక్ష్యం అవమానం ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్. కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధిరాష్ట్ర ప్రభుత్వం బి.సి విద్యార్థుల ఫీజు బకాయిలు 5 వేల కోట్లు యుంటి నిన్న కేవలం 37కోట్లు విడుదల చేసి అవమానపర్చారు. అన్యాయం చేశారు. వెంటనే మొత్తం పీతాల బకాయిలు విడుదల చేయకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచరిక జారీ చేశారు. ఒక వైపు పంచాయితీ రాజ్ రిజర్వేషన్లను 42 శాతం నుంచి 17 శాతంకు తగ్గించి అన్యాయం చేశారు. ఇప్పుడు పీజులు తగ్గించి గోరమైన అన్యాయం చేశారని ఆర్. కృష్ణయ్య ధ్వజమెత్తారు. కాలేజీ కోర్సులు చదువు చున్న 15 లక్షల మంది విద్యార్థుల 10వేల కోట్ల ఫీజుల బకాయిలు వెంటనే చెల్లిందాలని డిమాండ్ చేస్తూ నేడు వేలాదిమంది బీసీ విద్యార్థులు చైతన్యపురి నుంచి నగర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనకు రాష్ట్ర బీసీ యువజన సంఘం అధ్యక్షులు జిల్లపల్లి అంజి, రాష్ట్ర బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ మోడీ రాందేవ్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ద్దేశించి ఆర్ కృష్ణయ్య ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ప్రత్యేక ప్రాథమిక ఇస్తుందని ప్రకటించారు ఇంకొకవైపు విద్యార్థులు చదువుకోకుండా అనేక ఆటంకాలు సృష్టించాలని విమర్శించారు. ఈ ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు అష్ట కష్టాల పాలవుతున్నారు. ఈ పీజులు కట్టాలని కాలేజీ విద్యార్థులపై యాజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నారు కోర్సు పూర్తయిన ఫీజులు లేక సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు వచ్చినవారికి అప్పులు చేసి పీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. కొందరు సర్టిఫికెట్లు తీసుకోలేక ఉద్యోగాలు కోల్పోతున్నారు. పీజీ కోర్సులలో సీట్లు పొందిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. ఉద్యోగాలు పొందిన వారు ఇతర దేశాలలో ఉద్యోగాలు వచ్చిన వారికి కూడా ఫీజులు రాక సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. దీనితో ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారు. విదేశాలకు చదువుకోవడానికి సీట్లు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు లేక వెళ్లలేకపోతున్నారు. ఇక కాలేజీ యాజమాన్యాలు కష్టాలు కూడా చెప్పతరం కాదు అద్దె భవనాల అద్దె కట్టడం లేదు. కాలేజీ లెక్చరర్ల జీతాలు నెలల తరబడి ఇవ్వక ఇబ్బందులు పడుతున్నారు లెక్చరర్ ల జీతాలు రాక కుటుంబాలు పోషించుకోలేక ఇండ్ అతున్నారు అనేక కాలేకల వందలాది కాలేజీలు మూసివేశారు. కుటుంబాల నుంచి వచ్చిన పిల్లలు ఇంజనీరింగ్, మెడిసిన్, పీజీ కోర్సుల ఉన్నత ఉద్యోగాలు ఫీజుల స్కాము పెట్టిన తర్వాత సమాజంలో మౌలికమైన మార్పులు జరిగాయన్నారు. పెద్ద చేస్తున్నాడు. ఈ స్కీము వలన అని అన్నారు. చీస్ సంకేమి మిం పోరాట ఫలితంగా గత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రియంబర్స్మెంట్ పథకం ద్వారా తెలుగు రెండు రాష్టాలలో లక్షలాదిమంది ప్రస్తుతం ఎస్సీ/ఎస్టీ/బీసీ/మైనారిటీ మరియు శాడిస్టీ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నాడు. పేద వర్గాలు ఉన్నత చదువు కొని అభివృద్ధి చెందుతుంటే ప్రభుత్వంలో అగ్రకులాలు రాష్ట్రంలోని దేవేల కాలేజీలలో 15 లక్షల మంది విద్యార్థులు కష్టాలు విడతున్నారు. ఓర్వలేక పోతున్నారు. ప్రతి దశలో ముఖ్యమంత్రులు మారినప్పుడల్లా ఈ స్కీము అమలుకు ఆటంకాలు సృష్టిస్తున్నారని విమర్పించారు. బడ్జెట్లు లేకపోతే మూన్ సుందరికరణ కు లక్షా 50 వేల కోట్లు కేటాయిసామని సీఎం ప్రకటించారు, ఫోర్ట్ సిటీ కోసం లక్షల కోట్లు కేటాయిస్తామని సీఎం ప్రకటనలు జారీ చేశారు. వీటికి బడ్జెటు ఎలా వస్తాయి. గత రెండు సంవత్సరాల కాలంలో 2 లక్షల 50 వేల కోట్లు అప్పులు తెద్వారు. అలాగే ప్రభుత్వానికి పన్నులు ఇతర ఆదాయ రూపంలో లక్షల కోట్లు వచ్చాయి. ఇంత బడ్జెట్ ఇచ్చిన కవల కోటు ఇవ్వడానికి మన పాలకులకు మనసు ఒప్పడం లేదు. కాంట్రాక్టర్లకు ఒక్కొక్కరికి 6వేల కోట్ల నుంచి 7వేల కోట్ల వరకు కమిషన్లు తీసుకుని బడ్జెటు ఇచ్చారు. ఫీజులు చెల్లించడానికి డబ్బులు లేవనడం విద్యాను నిర్లక్ష్యం చేయడమే కాదాయని విమర్శించారు. బిసిలు బలహీనవర్గాలు చదువు కోరదానే కుట్ర దాగి ఉంది. బీసీలు పేదవర్గాలు చదువు కుంటున్నారని అభివృద్ధి చెందరాదనే అసూయ ద్వేషం ఉంది. ఓర్వలేని తనమనే దుర్బుద్ధి దాగి ఉంది. పీజులు బడ్జెట్ ఇవ్వకపోతే రాష్ట్రంలో యుద్ధమే జరుగుతుందని హెచ్చరించారు. లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ పథకం కు ఒక 6000 కోట్లు అప్పు తెస్తే ఎవరు అడ్డుకుంటారని ప్రశ్నించారు.






## దయా గుణాన్ని ఇతరులకు పంచడమే క్రీస్తు సందేశం

● క్రైస్తవులకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ క్రిస్మస్ శుభాకాంక్షలు
● పాస్టర్లకు గౌరవ వేతనం - వారి అకౌంట్లకు రూ.50 కోట్లు జమ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి దయా గుణాన్ని ఇతరులకు పంచడమే ఏసుక్రీస్తు సందేశమని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.క్రిస్మస్ పండుగ ప్రతీ ఒక్కరి ఇంటిలోనూ సంతోషాలు నింపాలని క్రైస్తవులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ బుధవారం అమరావతిలో ఒక ప్రకటన విడుదల చేశారు.ప్రేమ, త్యాగానికి ప్రతీకైన ఏసుక్రీస్తు బోధనలు ప్రతీ ఒక్కరికీ అనుసరణీయమన్నారు. ప్రేమ, శాంతి, దయాగుణాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప మహనీయుడు ఏసుక్రీస్తు అని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రేమ, దయాగుణాన్ని కలిగి ఉండాలన్నారు. ప్రేమ, దయాగుణాన్ని ఇతరులకు పంచాలని క్రీస్తు ప్రజలకు బోధించడమే కాక, జీవించి చూపించారన్నారు. క్రైస్తవ సోదర, సోదరీమణులందరూ క్రిస్మస్ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య సంతోషంగా జరుపుకోవాలని మంత్రి ఫరూక్ ఆకాంక్షించారు.

పాస్టర్లకు గౌరవ వేతనం - వారి అకౌంట్లకు రూ.50 కోట్లు జమ పూర్తి

విజయవాడలోని ఏ-ప్లస్ కన్వెన్షన్ లో రాష్ట్ర ప్రభుత్వం - మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తేనేటి విందు( హై టీ ) సెమీ క్రిస్మస్ వేడుకలు సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు మరుసటి రోజునే పాస్టర్లకు గౌరవ వేతనం చెల్లింపు కోసం రూ. 50.04 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఉత్తర్వులు జారీ అయిన వెంటనే బుధవారం సాయంత్రానికి పాస్టర్ల అకౌంట్లకు గౌరవ వేతనం చెల్లింపు ప్రక్రియ కూడా ప్రభుత్వం పూర్తి చేసినట్లు మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. సీఎం చంద్రబాబు ప్రకటించిన మేరకు క్రిస్మస్ కు ముందు రోజే (24 వ తేదీ సాయంత్రం కు ) 12 నెలల గౌరవ వేతనం చెల్లించడం జరిగిందన్నారు. 2024 డిసెంబరు నుండి 2025 నవంబరు నెల వరకు, ఒక్కొక్కరికి రూ. 5000 చొప్పున 12 నెలల గౌరవ వేతనం 8427 మందికి, ఒక్కొక్క పాస్టర్ కు రూ. 60 వేలు క్రిస్మస్ పర్వదినం కు ముందే వారి అకౌంట్లకు జమ చేసి మైనారిటీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

## త్వరలోనే సినిమా టికెట్ రేట్లకు ఒకే జీవో

●సామాన్యులకు భారం లేకుండా, సినీ పరిశ్రమకు మేలు జరిగేలా త్వరలోనే నిర్ణయం : మంత్రి కందుల దుర్గేష్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది: ఆంధ్రప్రదేశ్లో సినిమా టికెట్ ధరల విషయంలో నెలకొన్న గందరగోళానికి తెరదించుతూ, అన్ని సినిమాలకు వర్తించేలా ఒకే సమగ్ర జీవోను తీసుకురావాలని భావిస్తున్నట్లు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. బుధవారం సచివాలయంలో జరిగిన సినిమా టికెట్ ధరల హేతుబద్ధీకరణ కమిటీ సమీక్షా సమావేశం అనంతరం మంత్రి దుర్గేష్ మీడియాతో మాట్లాడారు. ప్రతి సినిమా బడ్జెట్ను బట్టి విడివిడిగా జీవోలు ఇచ్చే పద్ధతికి స్వస్తి పలికి, ఒకే విధానం కింద టికెట్ ధరలు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. సినిమా పరిశ్రమ మనుగడ సాగించడంతో పాటు, సామాన్య ప్రేక్షకుడిపై భారం పడకుండా సమతుల్యత పాటిస్తామని, నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని సినీ పరిశ్రమకు మేలు జరిగేలా నిర్ణయం తీసుకుంటామన్నారు. పెద్ద బడ్జెట్ సినిమా, ఆర్టిస్టుల రెమ్యూనరేషన్ పై చర్చించి ఒక నిర్ణయానికి వస్తామన్నారు. అన్నింటికీ కేటగిరీ ప్రకారం సమానంగా టికెట్ల ధరలు పెంచే విధానం పరిశీలిస్తున్నామన్నారు. త్వరలోనే డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలతో సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. సినీ పరిశ్రమ సమస్యలు కూడా విని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తెలుగు సినిమా పాన్ ఇండియా దాటి పాన్ వరల్డ్ అయిందని అన్నారు. పాన్ ఇండియా సినిమా వల్ల నిర్మాతలకు బడ్జెట్ విపరీతంగా పెరుగుతోందన్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని ఏపీలో సినిమా టికెట్ల రేట్ల హేతుబద్ధీకరణపై ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఐ అండ్ పీఆర్ డైరెక్టర్, ఏపీ ఎస్ ఎఫ్ టీవీ మరియు టీడీసీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, లా డిపార్ట్ మెంట్ సెక్రటరీ, తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ అధ్యక్షతన ఏర్పాటైన కమిటీ సమీక్షా సమావేశం ఇవాళ జరిగిందన్నారు. మల్టీప్లెక్స్ లు, సింగిల్ స్క్రీన్ల టికెట్ ధరల హేతుబద్ధీకరణపై, హై బడ్జెట్ సినిమా టికెట్ల పెంపునకు అనుసరించాల్సిన విధానాలపై కమిటీ చర్చించిందన్నారు. సమగ్రంగా చర్చించిన అనంతరం కమిటీ ప్రభుత్వానికి సిఫారసులు చేస్తుందని వెల్లడించారు. ఇప్పటివరకు పాత జీవో ప్రకారం హోం శాఖ ద్వారా సినిమా టికెట్ రేట్లు పెంచుతున్నామని, ప్రస్తుతం లో బడ్జెట్, హై బడ్జెట్ సినిమాలకు ఎంత ధర ఉండాలనే అంశంపై కమిటీ చర్చిస్తోందన్నారు. ఎంత శాతం ఏపీలో చిత్రీకరణ జరపాలన్న అంశంపై నిబంధనలు నిర్ణయిస్తామన్నారు. షూటింగ్ లతో పాటు పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా నిర్ణయాలుంటాయన్నారు. ఒక విధానపరమైన నిర్ణయం తీసుకున్న తర్వాత త్వరలోనే కొత్త జీవో జారీ చేస్తామన్నారు. అందరి అభిప్రాయాలను తీసుకున్న తర్వాత నిర్మాతలకు ప్రభుత్వం అండగా ఉండేలా కమిటీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఇండియాలో ఏపీని చలచిత్ర నిర్మాణానికి ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. చలనచిత్ర, టెలివిజన్ పరిశ్రమ వృద్ధిని ప్రోత్సహిస్తామని మంత్రి కందుల దుర్గేష్ వివరించారు.

## స్వీయ ప్రయోజనాలపై రాజీపడని చైనా

● జాబితాలో అరుణాచల్ ప్రదేశ్కు చోటు
● వెల్లడించిన పెంటగాన్ రిపోర్ట్

న్యూఢిల్లీ : తాము రాజీపడని ప్రయోజనాల్లో అరుణాచల్ప్రదేశ్ ఒకటని చైనా భావిస్తోందని అమెరికా కాంగ్రెస్కు ఇచ్చిన నివేదికలో పెంటగాన్ పేర్కొంది . 2049 నాటికి తాను అనుకొంటున్న పూర్వవైభవాన్ని అందుకోవాలన్న లక్ష్యంతో చైనా ఉన్నట్లు తెలిపింది. చైనా తన నాయకత్వ పరిధిని మరింత విస్తరించాలని భావిస్తున్నట్లు పేర్కొంది. తైవాన్, సెంకాకు ద్వీపాలతో పాటు భారత్లోని అరుణాచల్ప్రదేశ్ లు బీజింగ్ విస్తృత జాతీయ భద్రతా ప్రణాళికల్లో భాగమైందని వెల్లడించింది.జాతీయ పునరుజ్జీవంలో భాగంగా తైవాన్ వంటి ముఖ్య భూభాగాలను చేర్చుకోవడం కీలకమని బీజింగ్ () భావిస్తున్నట్లు పెంటగాన్ నివేదిక తెలిపింది. జాతీయ పునరుజ్జీవానికి బీజింగ్ మూడు ప్రధాన ప్రయోజనాలను లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది. అందులో చైనా కమ్యూనిస్ట్ పార్టీ ()పై నియంత్రణ, దేశ ఆర్థికాభివృద్ధితో పాటు.. సార్వభౌమాధికారం, ప్రాదేశిక వాదనలు కొనసాగించడం వంటివి అందులో ఉన్నట్లు పేర్కొంది.

వలసదారుల పిల్లలపై విషం కక్కిన ట్రంప్ సలహాదారు సీసీపీ తన పాలనకు దేశం బయట, లోపల నుంచి వచ్చే విమర్శలతో ఎదురయ్యే ముప్పు విషయంలో చాలా అప్రమత్తంగా ఉంటుందని తెలిపింది. తనకు వ్యతిరేకంగా హాంకాంగ్, షింజియాంగ్, టిబెట్, తైవాన్లలో ఉండే రాజకీయ నాయకులు, పార్టీలపె.

## సంక్రాంతికి 70 అన్న క్యాంటీన్లతో

# చంద్రబాబు 'వెల్ఫేర్ రీ-లాంచ్'

పట్టణాలకే పరిమితం కాదు.. పేదల భోజనం గ్రామాల దాకా!



ఎం.గణేశ్, సూర్య ప్రధాన ప్రతినిధి పేదలకు తక్కువ ధరకే నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్లో ప్రారంభమైన అన్న క్యాంటీన్ల పథకం ఇప్పుడు మరో కీలక దశకు చేరుకుంది. పట్టణాల్లో విజయవంతంగా కొనసాగుతున్న ఈ పథకాన్ని గ్రామీణ ప్రాంతాలకు విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సంక్రాంతి పండుగను లక్ష్యంగా పెట్టుకుని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో ఒకేసారి 70 కొత్త అన్న క్యాంటీన్లు ప్రారంభించేందుకు కసరత్తు చేస్తోంది. జనవరి 10లోగా నిర్మాణ పనులు పూర్తిచేసి, జనవరి 13 నుంచి 15 మధ్యలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు భావిస్తున్నారు. అన్న క్యాంటీన్ల పథకం తొలిసారిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో పట్టణ ప్రాంతాల్లో ప్రారంభమైంది. పేదలు, కూలీలు, వలస కార్మికులు, ఆసుపత్రుల వద్ద ఉండే బాధితులకు భోజనం కోసం ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. ప్రారంభ దశలో రాష్ట్రంలోని ప్రధాన నగరాలు, జిల్లా కేంద్రాల్లో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారు. ప్రజల నుంచి విస్తృత ఆదరణ లభించడంతో క్రమంగా ఈ పథకం అన్ని పట్టణాలకు విస్తరించింది. మొదటి దశలో అన్న క్యాంటీన్లు ఎక్కువగా విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, కర్నూలు, నెల్లూరు, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు, ఒంగోలు, అనంతపురం, చిత్తూరు, విజయనగరం, శ్రీకాకుళం వంటి పట్టణాల్లో ప్రారంభమయ్యాయి. అప్పట్లో జిల్లాల వారీగా చూస్తే విశాఖపట్నం జిల్లాలో అత్యధికంగా అన్న క్యాంటీన్లు ప్రారంభించగా, గుంటూరు, కృష్ణా, చిత్తూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, నెల్లూరు జిల్లాల్లో పెద్ద సంఖ్యలో క్యాంటీన్లు ఏర్పాటు చేశారు. తరువాత దశల్లో అనంతపురం, కడప, కర్నూలు, ప్రకాశం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లోనూ పట్టణ కేంద్రాల పరిధిలో అన్న క్యాంటీన్లు అందుబాటులోకి వచ్చాయి.ఈ క్రమంలో ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా నగరాలు, పట్టణాల్లో మొత్తం 205 అన్న క్యాంటీన్లు కొనసాగుతున్నాయి. ఈ క్యాంటీన్లలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం కేవలం ఐదు రూపాయలకే అందిస్తున్నారు. రోజుకు మూడు పూటలా కలిపి రెండు లక్షల మందికి పైగా ప్రజలు ఈ సేవలను వినియోగించుకుంటున్నారు. ఇప్పటివరకు 7.20 కోట్ల మందికి పైగా ప్రజలు అన్న క్యాంటీన్లలో భోజనం చేయగా, మధ్యాహ్న భోజనం చేసినవారు 3.16 కోట్లు, ఉదయపు అల్పాహారం తీసుకున్నవారు 2.62 కోట్లు, రాత్రి భోజనం చేసినవారు 1.42 కోట్లుగా అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అన్న క్యాంటీన్లకు అత్యధిక స్పందన విశాఖపట్నం, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో కనిపిస్తోంది. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రభుత్వ ఆసుపత్రుల పరిసరాల్లో ఉన్న క్యాంటీన్లకు రోజూ భారీ సంఖ్యలో పేదలు వస్తున్నారు. పట్టణాల్లో ఈ పథకం సాధించిన విజయమే ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలకు విస్తరణకు ప్రేరణగా మారింది.గ్రామాల్లో కూడా అన్న క్యాంటీన్లు అవసరమని ఎమ్మెల్యేలు ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం కొత్తగా 70 అన్న క్యాంటీన్లకు మంజూరు ఇచ్చింది. ఈ క్యాంటీన్లు పూర్తిగా గ్రామీణ ప్రాంతాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో ఏర్పాటు చేయనున్నారు. దీంతో గ్రామీణ కూలీలు, రైతులు, వృద్ధులు, ఒంటరి మహిళలకు తక్కువ ధరకే భోజనం అందుబాటులోకి రానుంది.

గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న 70 అన్న క్యాంటీన్లు జిల్లా వారీగా చిత్తూరు జిల్లాలో 7, గుంటూరు జిల్లాలో 5, శ్రీకాకుళం జిల్లాలో 5, తూర్పుగోదావరి, ఏలూరు, ప్రకాశం, కర్నూలు జిల్లాల్లో తలా 4 చొప్పున ఏర్పాటు చేయనున్నారు. అలాగే విజయనగరం, అనంతపురం, అల్లూరి



సీతారామరాజు, అనకాపల్లి, బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, నెల్లూరు, అన్నమయ్య జిల్లాల్లో తలా 3 క్యాంటీన్లు ఏర్పాటు కానున్నాయి. కాకినాడ, తిరుపతి జిల్లాల్లో రెండు చొప్పున, పార్వతీపురం మన్యం, పల్నాడు, ఎన్టీఆర్, శ్రీసత్యసాయి, నంద్యాల, కడప జిల్లాల్లో ఒక్కో క్యాంటీన్ చొప్పున ప్రారంభించనున్నారు. గ్రామాల్లో అన్న క్యాంటీన్లు ప్రారంభమైతే భోజనం కోసం పట్టణాలకు వెళ్లే అవసరం తగ్గనుంది. తక్కువ ధరకే నాణ్యమైన ఆహారం అందించడం ద్వారా గ్రామీణ పేదల జీవన వ్యయాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. పట్టణాల్లో విజయవంతమైన అన్న క్యాంటీన్ల పథకం గ్రామాల్లోనూ అదే స్థాయిలో ప్రజల ఆదరణ పొందుతుందన్న నమ్మకంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. సంక్రాంతి నాటికి గ్రామీణ ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లు అందుబాటులోకి వస్తే, ఇది పేదల జీవితాల్లో మరో కీలక మార్పుగా నిలవనుంది.

# పేదలకు నాణ్యమైన వైద్యంలో రాజీలేదు

● పీపీపీ విధానంపై ముందుకే... తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి ● కేంద్ర మార్గదర్శకాల మేరకు విజీఎఫ్కు నిర్ణయం
● వీజీఎఫ్ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 30 శాతం చొప్పున ఆర్థిక మద్దతు
● టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయండి ● ఆదోని మెడికల్ కాలేజ్ నిర్మాణానికి ముందుకొచ్చిన సంస్థతో ఒప్పందం
● వైద్య ఆరోగ్య శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి అమరావతి: పేదలకు నాణ్యమైన మెడికల్ విద్యను, వైద్యాన్ని అందించే విషయంలో ఎక్కడా రాజీ పడేది, వెనక్కి తగ్గేది ఉండదని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వైద్యారోగ్య శాఖపై సచివాలయంలో బుధవారం సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం ప్రస్తావనకు వచ్చింది. దేశ వ్యాప్తంగా పీపీపీ విధానం అమల్లో ఉందని.. పేద వర్గాలకు నాణ్యమైన, కార్పొరేట్ వైద్యం అందించే విషయంలో పీపీపీ విధానంలో ముందుకువెళ్లాలని సీఎం అధికారులకు సూచించారు.

పీపీపీలకు వయబులిటీ గ్యాప్ ఫండింగ్ :సమీక్ష సందర్భంగా పీపీపీ విధానంలో ఆసుపత్రులు, మెడికల్ కాలేజీల నిర్మాణం, మౌలిక వసతులపై కేంద్ర ప్రభుత్వ సూచనలను, మార్గదర్శకాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పీపీపీ ప్రాజెక్టుల అమలును ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం, ఆర్థిక వ్యవహారాల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ ద్వారా పలు విధానపరమైన ఆర్థిక సహాయ పథకాలను ప్రవేశపెట్టిందని అధికారులు చెప్పారు. ఈ క్రమంలో అమలులో ఉన్న వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద... సామాజికఆరోగ్య రంగానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పీపీపీ ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద అందించే ఆర్థిక చేయూతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం భరించాలని కేంద్రం సూచించిందని అధికారులు వెల్లడించారు. ఇందులో భాగంగా వైద్య రంగంలో వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద ఇచ్చే 60 శాతం ఆర్థిక మద్దతులో చెరో 30 శాతం చొప్పున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలని సూచించినట్లు అధికారులు తెలిపారు. వీజీఎఫ్ ద్వారా అరుణాచల్ ప్రదేశ్, ఝార్ఖండ్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఆసుపత్రులు, వైద్య కళాశాలు నిర్మించేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల విభాగం ఇప్పటికే అనుమతులు ఇచ్చిందని చెప్పారు. ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్రం పీపీపీ విధానాన్ని ప్రోత్సాహిస్తోందని అధికారులు వివరించారు. దీని ద్వారా వైద్య కళాశాలలు, ఆసుపత్రుల వంటి కీలక ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధి వేగవంతం కావడమే కాకుండా, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని కేంద్రం అభిప్రాయ పడినట్లు అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు.

ఆదోని మెడికల్ కాలేజ్ నిర్మాణానికి టెండర్ల దాఖలు ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రభుత్వం పీపీపీ విధానంలో నిర్మించ తలపెట్టిన మెడికల్ కాలేజీలను ముందుకు తీసుకువెళ్లేందుకు అవసరమైన కార్యాచరణతో పనిచేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఏపీలో పీపీపీ విధానంలో చేపట్టిన మెడికల్ కాలేజీల నిర్మాణానికి కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా వీజీఎఫ్ సహ ఇతర ప్రోత్సాహకాలు ఇవ్వాలని సీఎం ఆదేశించారు. ప్రభుత్వం తొలి విడతగా ఆదోని, మదనపల్లి, పులివెందుల, మార్కాపురం మెడికల్ కాలేజీలకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను అధికారులు సీఎంకు వివరించారు. నాలుగు మెడికల్ కాలేజీలకు పీపీపీ విధానంలో నిర్మించి, నిర్వహించేలా సెప్టెంబరు 18న ప్రభుత్వం టెండర్లు పిలిచిందని... అక్టోబర్ 6వ తేదీన నిర్వహించిన ప్రీ-బిడ్ సమావేశానికి 6 జాతీయ, అంతర్జాతీయ సంస్థలు పాల్గొన్నాయని అధికారులు తెలిపారు.

క్షేత్ర స్థాయిలో బిడ్డర్ల పర్యటన అయితే కొందరు బిడ్డర్లు ప్రాజెక్ట్ స్థలాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను అంచనా వేసుకునేందుకు కొంత సమయం కావాలని కోరారన్న విషయాన్ని అధికారులు సీఎం చంద్రబాబు దృష్టికి తెచ్చారు. కొందరు రెండవ ప్రీ-బిడ్ సమావేశాన్ని నిర్వహించాలని కూడా అభ్యర్థించారని... బిడ్డర్ల అభ్యర్థన మేరకు అధికారులు ఆయా సంస్థల ప్రతినిధులకు సైట్ విజిట్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అనంతరం అక్టోబర్ 23న నిర్వహించిన రెండవ ప్రీ-బిడ్ సమావేశంలో కూడా బిడ్డర్లు పాల్గొన్నారని.

# జగన్ పాలనలో తిరుమలలో మహాపాపాలు

● పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది
●దేశ విదేశాల నుంచి వచ్చిన భక్తులు, హిందువులందరూ అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు ● అక్రమాలపై ప్రజలు ఇప్పుడు స్పష్టంగా అవగాహనకు వస్తున్నారు ● కూటమి ప్రభుత్వం పని తీరుపై ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తుంది ● మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానంలో అనేక అక్రమాలు, మహాపాపాలు చోటు చేసుకున్నాయని రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. బుధవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామివారి క్షేత్ర పవిత్రతకు భంగం కలిగేలా వ్యవహారాలు జరిగాయని, అవన్నీ ఇప్పుడు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. భక్తులు అత్యంత పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిందని గుర్తుచేశారు. దేశ విదేశాల నుంచి వచ్చిన భక్తులు, హిందువులందరూ కలియుగ ప్రత్యక్ష దైవంగా కొలిచే వెంకటేశ్వర స్వామి దర్శనానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, భక్తుల సౌకర్యాల విషయంలో గత ప్రభుత్వం ఘోరంగా నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు.గతంలో తిరుమలలో జరిగిన అక్రమాలపై ప్రజలు ఇప్పుడు స్పష్టంగా అవగాహనకు వస్తున్నారని, అప్పట్లో టీటీడీ పాలక మండలి చైర్మన్గా వ్యవహరించిన భూమా కరుణాకర్ రెడ్డి పాత్రకు సంబంధించిన అంశాలు కూడా వెలుగులోకి వస్తున్నాయని చెప్పారు. ప్రస్తుతం ఆ వ్యవహారాలు న్యాయస్థానాల పరిధిలో ఉన్నందున వాటిపై ఎక్కువగా మాట్లాడటం లేదని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్నప్రసాదాలు, కాటేజీలు, ఇతర సేవలలో జరిగిన అక్రమాలను వెలికి తీస్తున్నామని, ఇకపై ప్రసాదాలకు ఉపయోగించే నెయ్యి సహా అన్ని పదార్థాలను తప్పనిసరిగా పరీక్షించిన తరువాతే వినియోగిస్తున్నామని తెలిపారు. దాతలు అందించే వస్తువులైనా సరే నాణ్యత ప్రమాణాలు పాటించిన తరువాతే స్వీకరిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా ఏకాదశి రోజున 'వైకుంఠం దర్శనం' ద్వారా 90 శాతం పైగా సామాన్య భక్తులకు దర్శన సౌకర్యం కల్పించే చారిత్రాత్మక నిర్ణయం కూటమి ప్రభుత్వం తీసుకుందని మంత్రి తెలిపారు. తిరుమల గురించి అసత్య ప్రచారాలు చేస్తూ, సంబంధం లేని ఆరోపణలను కొందరు గత ప్రభుత్వ నేతలు మీడియాకు అందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవుడిపై నమ్మకం లేని వ్యక్తికి టీటీడీ వంటి పవిత్ర సంస్థ బాధ్యతలు అప్పగించడమే గత ప్రభుత్వపు అతిపెద్ద తప్పుగా ప్రజలు భావిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. గత ఆరు నెలలుగా కూటమి ప్రభుత్వ పనితీరుకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని, మంచి పరిపాలన అందిస్తున్నామని చెప్పారు. డీఎస్సీ, పోలీస్ కానిస్టేబుల్ నియామకాలు, పరిశ్రమల పెట్టుబడులు, సీఐ సదస్సుల ద్వారా కోట్ల రూపాయల పెట్టుబడులు రావడం రాష్ట్ర అభివృద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ఒక విశ్వసనీయ పెట్టుబడి గమ్యస్థానంగా మారుతోందని తెలిపారు. సింగిల్ విండో విధానం ద్వారా అనుమతులు ఇస్తూ పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పిస్తున్నామన్నారు.కొత్త పోర్టులు, షిప్ బిల్డింగ్ యార్డులు, ఐదు కొత్త విమానాశ్రయాల నిర్మాణ ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని, నెల్లూరు ప్రాంతంలో త్వరలో టెండర్లు పిలవనున్నట్లు చెప్పారు. పెట్టుబడిదారులను భయపెట్టే విధంగా ప్రతిపక్ష నేతలు మాట్లాడటం దురదృష్టకరమని, ఇలాంటి బెదిరింపులకు ఇన్వెస్టర్లు భయపడరని స్పష్టం చేశారు.ప్రజలు ఇప్పటికే వైఎస్సార్ పార్టీని తిరస్కరించారని, 150 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితమైనా ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో దౌర్జన్య రాజకీయాలకు చోటు లేదని, ప్రజలే అన్నిటిని గమనిస్తున్నారన్నారు.గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన ఆర్అండ్బీ శాఖను పునరుజ్జీవింపజేసి, ఒక్క ఏడాదిలోనే మూడు వేల కోట్ల రూపాయల విలువైన రహదారి పనులకు అనుమతులు తెచ్చామని తెలిపారు. గుంతలు లేని రహదారుల లక్ష్యంతో సంక్రాంతి నాటికి ప్రధాన పనులు పూర్తి చేస్తామని,

# రుషికొండ ప్యాలెస్పై త్వరలోనే తుది నిర్ణయం

●ప్రజలకు ఉపయోగపడేలా, ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా వినియోగం
●మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్



ఏపీ స్టేట్ బ్యూరో,సూర్య ప్రధాన ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడకుండా ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా, ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా విశాఖలోని రుషికొండ ప్యాలెస్ ను వినియోగించాలని భావిస్తున్నట్లు మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్ తెలిపారు. రుషికొండ ప్యాలెస్ ను ఎలా వినియోగించాలన్న అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ 3 భేటీ బుధవారం సచివాలయం రెండో బ్లాక్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగింది. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి వర్చువల్ గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీఏ సీఈవో, ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట, పర్యాటక శాఖ అధికారులు శ్రీనివాస్, ఈశ్వరయ్యలు రుషికొండ ప్యాలెస్ కు సంబంధించిన వివరాలు కమిటీకి వివరించారు. సుదీర్ఘ చర్చల అనంతరం ప్యాలెస్ వినియోగంపై వచ్చిన పలు ప్రతిపాదనలను చర్చించామని, తాజ్, లీలా ప్యాలెస్, అట్మాస్ కోర్, ఫెమా సంస్థలు ముందుకొచ్చినట్లు మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్ లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న రుషికొండ భవనాలు హోటళ్లకు పూర్తి అనుకూలంగా లేవని తెలిపారు. ప్యాలెస్ లపై అదనంగా భవంతులు నిర్మిస్తే బాగుంటుందనే అభిప్రాయాలు వచ్చినట్లు మంత్రులు పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనలపై మరోసారి ఈనెల 28న ఆన్ లైన్ జీవోఎం మీటింగ్ లో చర్చిస్తామన్నారు.ఆ సమావేశంలో వచ్చే తుది ప్రతిపాదనలను రాష్ట్ర కేబినెట్ ఆమోదం కోసం పంపనున్నామన్నారు. అంతిమంగా హాస్పిటాలిటీ వైపు మొగ్గు చూపుతూ వయబుల్ మోడ్ లో ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు సబ్ కమిటీ పేర్కొంది. బీచ్ ఫ్రంట్ వినియోగంలో అంతర్జాతీయ ప్రమాణాలను పాటిస్తూ మాల్దీవులు, పుదుచ్చేరి తరహా విధానాలను అనుసరిస్తే బాగుంటుందని చర్చించామన్నారు. గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల పర్యాటక శాఖకు భారీ నష్టం వాటిల్లిందని మంత్రులు విమర్శించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రుషికొండ ప్యాలెస్ ను హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి ఇస్తే బాగుంటుందని భావిస్తున్నట్లు తెలిపారు. కానీ కొంతమంది రుషికొండ కింద ఉన్న 9 ఎకరాలు హోటల్స్ కోసం అదనంగా అడిగారని తెలిపారు. సీఆర్ జెడ్ నిబంధనల ప్రకారం 7 ఎకరాల్లో ఎలాంటి నిర్మాణం చేయకూడదని తెలిసిందన్నారు. మిగిలిన 2 ఎకరాలను ఎలా వినియోగిస్తే బాగుంటుందో చర్చించామన్నారు. రుషికొండ ప్యాలెస్ లోని చివరి రెండు బ్లాక్ లు ప్రజలకు ఆర్ట్ గ్యాలరీ, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం, ఇతర అవసరాల కోసం ఉంచుతామన్నారు. గత ప్రభుత్వ నిర్ణయం వల్ల ప్రజాధనం వృధా అయిందన్నారు. ఇవాళ జరిగిన భేటీలో పర్యాటక శాఖ భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలని ఆదేశించామని నివేదిక వచ్చిన అనంతరం.

తెలంగాణ ప్రభుత్వం
నిజామ్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, హైదరాబాద్,
పంజాగుట్ట, హైదరాబాద్ - 500082, తెలంగాణ
ఫోన్: 040-23489000/9244 040-23396552
www/nims.edu.in
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన
RC నెం. Plng II/20/2024/TCI/Newspapers తేది: 24-12-2025
NIMS యొక్క ప్లానింగ్ విభాగం నుండి ఈ-ప్రొక్యూర్మెంట్ పోర్టల్ (www.eprocurement.telangana.gov.in) ద్వారా కింది టెండర్ నోటిఫికేషన్ల కోసం బిడ్లు ఆహ్వానించబడ్డాయి.
క్రమ సంఖ్య: 1. **వివరణ:** అగ్నిమాపక పరికరాలకు రీఫిల్లింగ్ మరియు హైడ్రోస్టాటిక్ ప్రెజర్ టెస్టింగ్.
బిడ్డర్లు పూర్తి టెండర్ స్పెసిఫికేషన్లు, సవరణలు, దిద్దుబాటు, ప్రీ-క్వాలిఫికేషన్ ప్రమాణాలు, గడువు తేదీలు, సాధారణ నవీకరణలు మరియు పాల్గొనడం కోసం పైన పేర్కొన్న వెబ్సైట్లను సందర్శించాలని కోరారు.
సం/- ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్
DIPR.RO.No.12634-PP/CL/Advt/1/2025-26 , Dt: 24-12-2025

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఎల్.బి.నగర్, సర్కిల్-4,ఎమ్మార్వో ఆఫీస్ఎదురుగా, సరూర్ నగర్, హైదరాబాద్, ఇ-మెయిల్: eec4.ghmc@gmail.com
కొటేషన్ ప్రకటన
కొటేషన్ నోటీసు నెం.EE/LBNR/LBNZ/10/2025-26, తేది: 24-12-2025
ప్రముఖ సంస్థల నుండి సీల్డ్ కోట్స్ ఆహ్వానించబడ్డాయి, వీటిని 30-12-2025న లేదా అంతకు ముందు మ॥3.00 గం॥ల వరకు దిగువ సంతకందారుకు అందజేయాలి మరియు అదే రోజు సాయంత్రం 4.00 గం॥లకు తెరవబడతాయి. క్రింద ఇవ్వబడిన అంశాల యొక్క వివరణాత్మక వివరణలు మరియు వివరణ కోసం మీరు కార్యాలయ సమయాల్లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, LB నగర్ సర్కిల్-4, GHMCని సంప్రదించవచ్చు. క్రమ సంఖ్య: 1. **అంశం యొక్క వివరణ:** 50mm పైల్ ఎత్తుతో అన్ని స్పోర్ట్ కోర్టులకు తగిన కృత్రిమ ఫుట్బాల్ టర్ఫ్ సరఫరా మరియు సంస్థాపన, తప్పనిసరి 5 సంవత్సరాల వారంటీతో స్పోర్ట్స్ ఫ్లోరింగ్ కోసం. **క్వాంటిటి:** 1. **యూనిట్:** ప్రతి ఒక్కంటికి. **షరతులు:** 1. కొటేషన్లు 30-12-2025వ తేదీన మధ్యాహ్నం 3.00 గంటలలోపు అందాలి మరియు వాటిని అదే రోజు సాయంత్రం 4.00 గంటలకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-4, ఎల్.బి. నగర్ సర్కిల్-4, జిహెచ్ఎంసి వారి కార్యాలయంలో తెరవబడతాయి.
2. వివరణాత్మక స్పెసిఫికేషన్లు www.ghmc.gov.inలో అందుబాటులో ఉన్నాయి.
3. ఎల్.బి. నగర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్కు ఎటువంటి కారణం చెప్పకుండా కొటేషన్లను రద్దు చేసే హక్కు రిజర్వ్ చేయబడింది.
**సంబంధిత అధికారి చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎల్.బి. నగర్ సర్కిల్-4, జిహెచ్ఎంసి, హైదరాబాద్.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎల్.బి.నగర్ సర్కిల్-4, GHMC
DIPR.RO.No.12594-PP/CL/Advt/1/2025-26 , Dt: 24-12-2025

## ఈశాన్య రాష్ట్రాలకు పొరుగు దేశాల ఎన్నికల సెగ

భారతదేశానికి తూర్పున ఉన్న మయన్మార్, బంగ్లాదేశ్ వంటి పొరుగు దేశాల్లో నెలకొన్న రాజకీయ అస్థిరత మరియు రాబోయే ఎన్నికల పరిణామాలు భారత భద్రతపై, ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. మయన్మార్‌లో డిసెంబర్ 28న జరగబోయే ఎన్నికలు ఒకవైపు, బంగ్లాదేశ్‌లో మరో రెండు నెలల్లో జరగనున్న ఎన్నికలు మరోవైపు భారత దౌత్యరంగానికి పెను సవాలుగా మారాయి. మయన్మార్‌లో సైనిక పాలన మరియు ప్రజాస్వామ్య అనుకూల శక్తుల మధ్య జరుగుతున్న అంతర్గత యుద్ధం ఇప్పటికే సరిహద్దు ప్రాంతాల్లో అశాంతిని రేకెత్తించింది. అక్కడి అస్థిరత కారణంగా వేలాది మంది శరణార్థులు మిజోరం, మణిపూర్ వంటి రాష్ట్రాల్లోకి చొరబడటం వల్ల స్థానిక జనాభా సమతుల్యత దెబ్బతినడమే కాకుండా, భారత వ్యతిరేక ఉగ్రవాద ముఠాలు మయన్మార్ అడవులను సురక్షిత స్థావరాలుగా వాడుకునే ప్రమాదం పొంచి ఉంది. ఇటువంటి సమయంలో భారత్ చాలా అప్రమత్తంగా వ్యవహరిస్తూ, సరిహద్దు భద్రతను పటిష్టం చేయడంతో పాటు అక్కడ శాంతి నెలకొనేలా దౌత్యపరమైన ఒత్తిడి తీసుకురావాల్సి ఉంటుంది.

మరోవైపు బంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ సంక్షోభం మరియు మతపరమైన ఉద్రిక్తతలు భారతదేశానికి ఆందోళన కలిగిస్తున్నాయి. బంగ్లాదేశ్ గత దశాబ్ద కాలంగా భారత్‌తో అత్యంత సన్నిహిత సంబంధాలను కలిగి ఉన్నప్పటికీ, ప్రస్తుత అనిశ్చితి వల్ల భారత్ వ్యతిరేక శక్తులు అక్కడ బలపడే అవకాశం ఉంది. బంగ్లాదేశ్‌లో అస్థిరత ఏర్పడితే అది నేరుగా పశ్చిమ బెంగాల్ మరియు అసోం వంటి సరిహద్దు రాష్ట్రాలపై ప్రభావం చూపుతుంది. చొరబాట్లు పెరగడం, మతపరమైన అశాంతి సరిహద్దులు దాటడం వంటివి అంతర్గత భద్రతకు ముప్పుగా మారుతాయి. అందుకే బంగ్లాదేశ్‌లో జరగబోయే ఎన్నికల్లో భారత్ తన ప్రయోజనాలను కాపాడే, భారత్‌కు మద్దతుగా నిలిచే శక్తులకు పరోక్షంగా దౌత్య మద్దతు అందించడం చాలా ముఖ్యం. పొరుగు దేశాల్లో ప్రజాస్వామ్యం పరిఢవిల్లడం ఎంత ముఖ్యమో, అక్కడ భారత్ పట్ల సానుకూల దృక్పథం ఉన్న ప్రభుత్వాలు ఉండటం అంతే ముఖ్యం.

భారతదేశం తన "యాక్ట్ ఈస్ట్" విధానంలో భాగంగా ఈ రెండు దేశాలను అత్యంత కీలకమైన భాగస్వాములుగా భావిస్తోంది. ఈశాన్య రాష్ట్రాల ఆర్థికాభివృద్ధికి మయన్మార్, బంగ్లాదేశ్‌ల ద్వారా వాణిజ్య మార్గాలు ఏర్పడటం ఎంతో అవసరం. అయితే ఈ దేశాల్లోని అశాంతి కారణంగా అనేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు కుంటుపడుతున్నాయి. ఈ తరుణంలో భారత్ తన దౌత్య నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ, అటు అంతర్జాతీయ వేదికలపై ఈ దేశాల్లోని సంక్షోభాల పరిష్కారానికి కృషి చేస్తూనే, ఇటు దేశీయంగా సరిహద్దు నిఘాను కట్టుదిట్టం చేయాలి. పొరుగు దేశాల్లో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా, వారి విధానాలు భారత సార్వభౌమాధికారానికి మరియు భద్రతకు భంగం కలగకుండా ఉండేలా వ్యూహాత్మక అడుగులు వేయడం ఇప్పుడు అత్యంత అవశ్యం. ఈ క్లిష్ట పరిస్థితుల్లో భారత్ ఒక ప్రాంతీయ శక్తిగా తన ప్రయోజనాలను కాపాడుకుంటూనే, పొరుగు దేశాల్లో స్థిరత్వాన్ని పెంపొందించే బాధ్యతాయుతమైన పాత్రను పోషించాల్సి ఉంటుంది.

మయన్మార్ మరియు బంగ్లాదేశ్‌లలో నెలకొన్న ఈ సంక్షోభ పరిస్థితులు భారతదేశపు అంతర్గత భద్రతపై, ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాల్లోని వేర్పాటువాద ధోరణులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. మయన్మార్ సరిహద్దుల్లో ఉన్న మణిపూర్, నాగాలాండ్ వంటి రాష్ట్రాల్లో ఇప్పటికే జాతి సంఘర్షణలు మరియు సాయుధ ముఠాల కదలికలు ఆందోళన కలిగిస్తున్నాయి. మయన్మార్‌లోని సైనిక ప్రభుత్వం మరియు విపక్ష దళాల మధ్య పోరాటం తీవ్రతరమైతే, ఆ దేశంతో సరిహద్దు పంచుకుంటున్న భారత రాష్ట్రాల్లోకి ఆయుధాల అక్రమ రవాణా పెరిగే ప్రమాదం ఉంది. ఈ అస్థిరతను అదునుగా తీసుకుని విదేశీ శక్తులు భారత్‌ను ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నించవచ్చు. కాబట్టి, భారత్ తన సరిహద్దు నిర్వహణలో అత్యాధునిక సాంకేతికతను వాడటంతో పాటు, మయన్మార్ సరిహద్దుల్లో ఉన్న స్థానిక గిరిజన తెగలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ సమాచార సేకరణను బలోపేతం చేయాలి. దౌత్యపరంగా భారత్ కేవలం అధికారంలో ఉన్న వారితోనే కాకుండా, అక్కడి ప్రజల మద్దతు ఉన్న అన్ని ప్రజాస్వామ్య శక్తులతో సంబంధాలను కొనసాగించడం ద్వారా దీర్ఘకాలిక ప్రయోజనాలను కాపాడుకోగలదు.

బంగ్లాదేశ్ విషయానికి వస్తే, అక్కడ త్వరలో జరగబోయే ఎన్నికల ఫలితాలు భారత భద్రతా ముసాయిదాపై నేరుగా ప్రభావం చూపుతాయి. బంగ్లాదేశ్‌లో మత ఛాందసవాద శక్తులు గనుక బలపడితే, అది భారతదేశంలోని సరిహద్దు రాష్ట్రాల్లో మతపరమైన ఉద్రిక్తతలకు దారితీయవచ్చు. గతంలో బంగ్లాదేశ్ నేల భారత వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలకు నిలయంగా మారిన చేదు అనుభవాలు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న సహకారం కొనసాగాలంటే, భారత్ అనుకూల శక్తులు అక్కడ బలోపేతం కావడం అత్యవసరం. ఆర్థికంగా బంగ్లాదేశ్‌కు అతిపెద్ద భాగస్వామిగా ఉన్న భారత్, తన ఆర్థిక పరపతిని దౌత్యపరమైన ఆయుధంగా మలచుకోవాలి. బంగ్లాదేశ్‌లోని కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు మరియు ఇంధన సరఫరాలో భారత్ పాత్రను గుర్తుచేస్తూ, ఏ ప్రభుత్వం వచ్చినా భారత్ ప్రయోజనాలకు భంగం కలగకుండా చూసుకోవాలి. ఇది కేవలం రాజకీయ వ్యూహం మాత్రమే కాదు, భారతదేశ ఈశాన్య రాష్ట్రాల శాంతి భద్రతలకు సంబంధించిన మనుగడ ప్రశ్న.

ఈ క్లిష్ట సమయంలో భారత్ తన "పొరుగు దేశాలకు ప్రథమ ప్రాధాన్యం" విధానాన్ని మరింత పదును పెట్టాలి. చైనా వంటి శక్తులు ఈ దేశాల్లోని అస్థిరతను ఆసరాగా చేసుకుని తమ పట్టును పెంచుకోవాలని చూస్తున్నాయి. మయన్మార్‌లో చైనా నిర్మిస్తున్న నౌకాశ్రయాలు మరియు బంగ్లాదేశ్‌లో వారి పెట్టుబడులు భారత్‌ను చుట్టుముట్టే వ్యూహంలో భాగమే. దీనిని తిప్పికొట్టాలంటే భారత్ ఆయా దేశాలకు నమ్మకమైన మరియు శాశ్వత మిత్రుడిగా కనిపించాలి. అత్యవసర సమయాల్లో మానవతా దృక్పథంతో సహాయం అందిస్తూనే, భారత వ్యతిరేక శక్తులకు ఆ దేశాలు ఆశ్రయం ఇవ్వకుండా కఠినమైన దౌత్య ఒప్పందాలు చేసుకోవాలి. ఈశాన్య రాష్ట్రాల గుండా సాగే అంతర్జాతీయ రవాణా కారిడార్లు విజయవంతం కావాలంటే పొరుగు దేశాల్లో స్థిరత్వం తప్పనిసరి. అందుకే భారత్ కేవలం ప్రేక్షక పాత్ర పోషించకుండా, ఆ దేశాల్లో శాంతియుత మరియు భారత్-హిత ప్రభుత్వాలు ఏర్పడేలా అంతర్జాతీయ సమాజంతో కలిసి వ్యూహాత్మక పాత్ర పోషించాల్సిన అవసరం ఉంది.

పొరుగు దేశాలైన మయన్మార్, బంగ్లాదేశ్‌లలో నెలకొన్న సంక్షోభ పరిస్థితులలో భారతదేశం కేవలం ఒక పక్షానికే మొగ్గు చూపకుండా, అత్యంత సమతుల్యమైన మరియు దూరదృష్టితో కూడిన దౌత్య విధానాన్ని అవలంబించాల్సిన అవసరం ఉంది. మయన్మార్‌లో సైనిక ప్రభుత్వం మరియు ప్రజాస్వామ్య అనుకూల శక్తుల మధ్య జరుగుతున్న ఘర్షణలో భారత్ కేవలం సైనిక ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తే, ఆ దేశం పూర్తిగా చైనా గుప్పిట్లోకి వెళ్లే ప్రమాదం ఉంది. ఇది భారత భద్రతకు, ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాల సరిహద్దులకు తీరని నష్టం కలిగిస్తుంది. అందుకే భారత్ 'వ్యూహాత్మక సహనం' పాటిస్తూ, అటు అధికారంలో ఉన్న వారితో సంబంధాలు కొనసాగిస్తూనే, ఇటు ప్రజాస్వామ్య విలువల కోసం పోరాడుతున్న శక్తులతో రహస్య దౌత్యం నడపాలి. ఈ రకమైన 'డబుల్-ట్రాక్' విధానం వల్ల ఏ పక్షం గెలిచినా భారత్ ప్రయోజనాలు దెబ్బతినకుండా ఉంటాయి.

బంగ్లాదేశ్ విషయంలో కూడా భారత్ ఇదే విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి. గత ప్రభుత్వంతో ఉన్న సన్నిహిత సంబంధాల వల్ల ప్రస్తుత నిరసనకారులలో లేదా ప్రతిపక్షాలలో భారత్ పట్ల వ్యతిరేకత ఏర్పడకుండా చూడటం ముఖ్యం. పొరుగు దేశాల్లోని అస్థిరతను అదుపు చేయాలంటే, భారత్ అక్కడ 'నిరంకుశత్వానికి మద్దతు ఇస్తోంది' అనే ముద్ర పడకుండా జాగ్రత్త పడాలి. అక్కడి ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూనే, దేశ భద్రతను పణంగా పెట్టకుండా దౌత్యపరమైన అడుగులు వేయాలి. మానవతా దృక్పథంతో చేసే సహాయం , టీకాలు, ఆహార సరఫరా వంటివి ఆయా దేశాల ప్రజలలో భారత్ పట్ల సానుకూలతను పెంచుతాయి. ఇది రాజకీయాలకు అతీతంగా ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేస్తుంది, తద్వారా అస్థిరత సమయంలో కూడా భారత్ వ్యతిరేక భావజాలం వ్యాపించకుండా అడ్డుకోవచ్చు.

భవిష్యత్తులో ఈ దేశాలలో భారత్ అనుకూల శక్తులను పెంచుకోవాలంటే, భారత్ తనను తాను ఒక 'బాధ్యతాయుతమైన ప్రాంతీయ నాయకత్వ'శక్తిగా నిరూపించుకోవాలి. పొరుగు దేశాల్లోని అంతర్గత వ్యవహారాల్లో ప్రత్యక్షంగా జోక్యం చేసుకోకుండా, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించడం ఉత్తమ మార్గం. దీనివల్ల ఆయా దేశాల సార్వభౌమాధికారాన్ని గౌరవించినట్లు ఉంటుంది మరియు మన దేశంపై వారికి నమ్మకం పెరుగుతుంది.

అదే సమయంలో, భారత వ్యతిరేక ఉగ్రవాద ముఠాలకు ఆశ్రయం ఇవ్వకూడదనే 'రెడ్ లైన్స్' గురించి స్పష్టమైన హెచ్చరికలు పంపాలి. 2026 నాటికి ఈ దేశాల్లో జరగబోయే రాజకీయ మార్పులు మన ఈశాన్య రాష్ట్రాల ప్రగతికి అడ్డంకి కాకూడదంటే, భారత్ తన సైనిక పటిష్టతను ప్రదర్శిస్తూనే, మృదువైన దౌత్యం ద్వారా వారిని తన వైపు తిప్పుకోవాలి.

ఏ దేశంలోనైనా శాంతి నెలకొన్నప్పుడే ప్రాంతీయ ప్రగతి సాధ్యమవుతుంది కాబట్టి, భారత్ తన ఆర్థిక మరియు రక్షణ పరపతిని ఉపయోగించి ఆ దేశాల్లో స్థిరత్వాన్ని పెంపొందించే దిశగా అడుగులు వేయాలి. అంతిమంగా, పొరుగు దేశాల్లో భారత్-హిత ప్రభుత్వాలు ఉండేలా చూసుకోవడం మరియు అదే సమయంలో అక్కడి అంతర్గత ఘర్షణలు మన సరిహద్దులు దాటకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టడమే రాబోయే కాలంలో భారత విదేశీ విధానం యొక్క ప్రధాన లక్ష్యం కావాలి.

# 2026 ఆర్థిక భవితవ్యం అడుగులు ఎటు?

- వృద్ధి వైపా? మాంద్యం ముప్పు వైపా?
- అత్యంత ఆశాజనకంగా భారత రిజర్వ్ బ్యాంక్ విశ్లేషణ
- అనిశ్చితులు మరియు సవాళ్ల మధ్య భారత్ ఆర్థిక పటిష్టత కు కసరత్తులు
- 2026 ఆర్థిక సంవత్సరానికి తన వృద్ధి అంచనాను 7.3% పెంపు
- ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ రూపొందటమే లక్ష్యం




**తేజస్విని**
**హైదరాబాద్**

భారత రిజర్వ్ బ్యాంక్ తన తాజా నివేదికలో దేశ ఆర్థిక భవిష్యత్తుపై అత్యంత ఆశాజనకమైన విశ్లేషణను అందించింది. 2026 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకోబోతోందని ఈ నివేదిక స్పష్టం చేస్తోంది. అంతర్జాతీయంగా ఆర్థిక మందగమనం ఉన్నప్పటికీ, భారత్ మాత్రం తన అంతర్గత బలం మరియు సమర్థవంతమైన విధానాల వల్ల రికార్డు స్థాయి వృద్ధిని నమోదు చేస్తోంది.. ఈ నివేదిక కేవలం గణాంకాల పట్టిక మాత్రమే కాకుండా, 2026 నాటికి భారతదేశం ప్రపంచ ఆర్థిక పటంలో ఏ స్థానంలో ఉండబోతోందో తెలియజేసే ఒక కీలక రోడ్‌మ్యాప్‌గా నిలిచింది. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితులు మరియు సవాళ్ల మధ్య కూడా భారత్ తన ఆర్థిక పటిష్టతను ఎలా కాపాడుకుంటోందో ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఈ నివేదిక ద్వారా స్పష్టం చేశారు.

**ఆర్ బి ఐ నివేదిక: 2026 ఆర్థికచిత్రం**

ఆర్బీఐ నివేదిక అనేది దేశ ఆర్థిక ఆరోగ్య స్థితిని వివరించే ఒక ప్రామాణిక పత్రం. తాజా నివేదిక ప్రకారం, భారతదేశం 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆశించిన దానికంటే వేగంగా వృద్ధి చెందుతోంది. ముఖ్యంగా రెండో త్రైమాసికంలో నమోదైన 8.2% జీడీపీ వృద్ధి, భారత ఆర్థిక పునాదులు ఎంత బలంగా ఉన్నాయో ప్రపంచానికి చాటిచెప్పింది. ఇది గతంలో వేసిన అంచనాలను తలక్రిందులు చేస్తూ, భారత్‌ను ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న దేశంగా నిలబెట్టింది. ఈ నివేదికలోని ముఖ్యాంశాలు దేశంలోని అన్ని కీలక రంగాల పురోగతిని ప్రతిబింబిస్తున్నాయి. తయారీ, సేవలు మరియు వ్యవసాయ రంగాల్లో కనిపిస్తున్న సమతుల్య వృద్ధి దేశ ఆర్థిక వ్యవస్థను సుస్థిర మార్గంలో నడిపిస్తోంది. ఆర్బీఐ ఈ సానుకూల మార్పులను పరిగణనలోకి తీసుకుని, 2026 ఆర్థిక సంవత్సరానికి తన వృద్ధి అంచనాను 7.3%కి పెంచడం విశేషం. ఇది పెట్టుబడిదారులలో మరియు సామాన్య ప్రజలలో ఆర్థిక స్థిరత్వంపై నమ్మకాన్ని రెట్టింపు చేసింది.

**వృద్ధి అంచనాలు సవరణ -జీడీపీ :** ఆర్బీఐ తన తాజా విశ్లేషణలో భారత జీడీపీ వృద్ధి అంచనాలను గణనీయంగా పెంచింది. గతంలో 6.8% గా ఉన్న అంచనాను ఇప్పుడు 7.3%కి సవరించడం దేశ ఆర్థిక వ్యవస్థలో కనిపిస్తున్న జోరుకు నిదర్శనం. ముఖ్యంగా తయారీ మరియు సేవా రంగాలు 9% పైగా వృద్ధిని నమోదు చేయడం ఆర్థిక నిపుణులను ఆకట్టుకుంది. ఈ వేగం ఇలాగే కొనసాగితే 2026 నాటికి భారత్ ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా జపాన్‌ను అధిగమించే అవకాశం ఉందని నివేదిక అభిప్రాయపడింది. ప్రభుత్వ పెట్టుబడులు మరియు ప్రైవేట్ వినియోగం ఈ వృద్ధికి ప్రధాన ఇంజన్లుగా పనిచేస్తున్నాయి. పండుగల సీజన్‌లో పెరిగిన విక్రయాలు మరియు గ్రామీణ ప్రాం తాల్లో మెరుగుపడిన డిమాండ్ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపిరి పోశాయి. నిర్మాణ రంగం మరియు మౌలిక సదుపాయాల కల్పనలో వస్తున్న మార్పులు లక్షలాది మందికి ఉపాధిని కల్పిస్తూ, దేశీయంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతున్నాయి.

**ద్రవ్యోల్బణ నియంత్రణ :** ఆర్థిక వృద్ధి ఒకవైపు సాగుతుండగా, మరోవైపు సామాన్యుడిని వేధించే ధరల పెరుగుదల (ద్రవ్యోల్బణం) గణనీయంగా తగ్గడం గమనార్హం. ఆర్బీఐ గవర్నర్ ప్రస్తుత పరిస్థితిని 'గోల్డిలాక్స్ పీరియడ్'గా అభివర్ణించారు. అంటే దేశంలో వృద్ధి రేటు ఎక్కువగా ఉండి, ద్రవ్యోల్బణం తక్కువగా ఉండే అత్యంత అనుకూలమైన కాలం అని దీని అర్థం. అక్టోబర్ 2025 నాటికి ద్రవ్యోల్బణం కేవలం 0.3% కి పడిపోవడం ఒక చారిత్రాత్మక విజయంగా నిలిచింది. ఈ సానుకూల మార్పు వల్ల ఆర్బీఐ తన రెపో రేటును 5.25%కి తగ్గించింది. వడ్డీ రేట్లు తగ్గడం వల్ల గృహ రుణాలు, వాహన రుణాలు మరియు వ్యాపార రుణాలు చౌకగా మారుతాయి. ఇది ప్రజల వద్ద ఖర్చు చేయడానికి ఎక్కువ డబ్బు ఉండేలా చేస్తుంది, తద్వారా మార్కెట్‌లో నగదు లభ్యత పెరిగి ఆర్థిక కార్యకలాపాలు మరింత వేగవంతం అవుతాయి. 2026 నాటికి ఈ తక్కువ వడ్డీ రేట్ల విధానం పారిశ్రామిక రంగానికి పెద్ద ఊతమివ్వనుంది.

**బ్యాంకింగ్ రంగం బలోపేతం -మొండిబకాయిల తగ్గుదల:** భారత బ్యాంకింగ్ వ్యవస్థ గత దశాబ్ద కాలంలో ఎన్నడూ లేనంత పటిష్టంగా ఉందని ఆర్బీఐ తన నివేదికలో పేర్కొంది. ముఖ్యంగా ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగ బ్యాంకులలో మొండి బకాయిలు రికార్డు స్థాయికి తగ్గాయి. బ్యాంకులు ఇప్పుడు లాభాల్లో ఉండటమే కాకుండా, పరిశ్రమలకు మరియు సామాన్యులకు పెద్ద ఎత్తున రుణాలు ఇచ్చేందుకు అవసరమైన మూలధనాన్నికలిగి ఉన్నాయి.

ఈ ఆర్థిక స్థిరత్వం వల్ల 2026 నాటికి రుణ వితరణ గణనీయంగా పెరగనుంది. బ్యాంకులు కేవలం సంప్రదాయ రుణాలకే పరిమితం కాకుండా, ఎంఎస్ఎంఈ రంగానికి డిజిటల్ పద్ధతుల్లో వేగంగా రుణాలు అందిస్తున్నాయి. మొండి బకాయిలు తగ్గడం వల్ల బ్యాంకుల వడ్డీ మార్జిన్లు మెరుగుపడ్డాయి, ఇది పరోక్షంగా దేశ ఆర్థిక వ్యవస్థలో నగదు ప్రవాహాన్ని పెంచి పెట్టుబడులకు మార్గం సుగమం చేస్తోంది.

**గ్రీన్ఎకానమీ -స్థిరమైన ఇంధన వనరులు:** 2026 నాటికి భారత్ పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రపంచ అగ్రగామిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆర్బీఐ నివేదిక ప్రకారం, గ్రీన్ బాండ్ల ద్వారా నిధుల సమీకరణ పెరగడం వల్ల సౌర మరియు పవన విద్యుత్ ప్రాజెక్టులు వేగవంతం అవుతున్నాయి. ఇది కేవలం పర్యావరణానికే కాకుండా, ముడి చమురు దిగుమతులపై మన ఆధారపడటాన్ని తగ్గించి విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడానికి సహాయపడుతుంది.

ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'గ్రీన్ హైడ్రోజన్ మిషన్' 2026 నాటికి ప్రాథమిక ఫలితాలను ఇవ్వడం ప్రారంభిస్తుందని అంచనా. ఎలక్ట్రిక్ వాహనాల వాడకం పెరగడం వల్ల రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. ఈ గ్రీన్ ట్రాన్సిషన్ వల్ల కొత్త రకమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ఇది పర్యావరణ హితమైన వృద్ధికి దోహదపడుతుందని ఆర్బీఐ విశ్లేషించింది.

**రియల్ ఎస్టేట్ రంగం జోరు:** భారత ఆర్థిక వ్యవస్థలో రియల్ ఎస్టేట్ రంగం కీలక పాత్ర పోషిస్తోంది. ఆర్బీఐ వడ్డీ రేట్లను తగ్గించడం వల్ల గృహ రుణాలు చౌకగా మారి, మధ్యతరగతి ప్రజలు ఇళ్లు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. 2026 నాటికి పట్టణీకరణ వేగవంతం కావడంతో పాటు, ప్రభుత్వం చేపట్టిన 'అందరికీ ఇల్లు' పథకాలు ఈ రంగానికి మరింత ఊతాన్ని ఇస్తున్నాయి. నిర్మాణ రంగం వృద్ధి చెందడం వల్ల దానికి అనుబంధంగా ఉన్న సిమెంట్, స్టీల్, పెయింట్స్ వంటి దాదాపు 250 పరిశ్రమలకు డిమాండ్ పెరుగుతోంది. ఇది పెద్ద ఎత్తున అసంఘటిత రంగ కార్మికులకు ఉపాధిని కల్పిస్తోంది. పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటం వల్ల స్థిరాస్తి విలువలు పెరిగి, దేశ జీడీపీలో ఈ రంగం వాటా 2026 నాటికి 13% కి చేరుకోవచ్చని అంచనా.

**స్టార్టప్ ఎకోసిస్టమ్-ఆవిష్కరణలు:**

భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ హబ్‌గా ఎదిగింది. ఆర్బీఐ నివేదిక ప్రకారం, భారతీయ స్టార్టప్‌లు కేవలం సాఫ్ట్‌వేర్ సేవలకే పరిమితం కాకుండా, డీప్-టెక్, అగ్రి-టెక్ మరియు ఫిన్‌టెక్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెస్తున్నాయి. 2026 నాటికి మరిన్ని యూనికార్న్ కంపెనీలు (1 బిలియన్ డాలర్ల విలువైన సంస్థలు) భారత్ నుండి ఆవిర్భవించనున్నాయి.

ప్రభుత్వం కల్పిస్తున్న సులభతర వాణిజ్య విధానాలు మరియు వెంచర్ క్యాపిటల్ పెట్టుబడులు పెరగడం వల్ల యువత ఉద్యోగాల కోసం వెతకడం మానేసి, ఉద్యోగాలను సృష్టించే స్థాయికి చేరుకుంటున్నారు. టైర్-2 మరియు టైర్-3 నగరాల నుండి కూడా కొత్త ఆవిష్కరణలు రావడం వల్ల ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతోంది. ఇది దేశంలో వ్యాపార సంస్కృతిని మూలమట్టం నుండి బలోపేతం చేస్తోంది.

**వృద్ధికి దారితీసిన ప్రధాన కారణాలు : మరియు డిజిటలైజేషన్** దేశ ఆర్థిక వృద్ధికి ప్రధాన కారణం ప్రభుత్వం అమలు చేస్తున్న పన్ను సంస్కరణలు. ముఖ్యంగా జి ఎస్ టి పోర్టల్ ఆధునీకరణ మరియు డేటా అనలిటిక్స్ వాడకం వల్ల పన్ను ఎగవేతదారులు తగ్గుతున్నారు. ప్రతినెలా జి ఎస్ టి వసూళ్లు లక్షన్నర కోట్ల రూపాయలకు పైగా నమోదవుతుండటం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వద్ద మౌలిక సదుపాయాల కల్పనకు నిధుల కొరత లేకుండా పోయింది.

**పన్ను సంస్కరణలు:** ఈ అసాధారణ వృద్ధికి ప్రభుత్వం చేపట్టిన కీలక సంస్కరణలే ప్రధాన కారణమని నివేదిక విశ్లేషించింది. ముఖ్యంగా జి ఎస్ టి పోర్టల్ ఆధునీకరణ మరియు డేటా అనలిటిక్స్ వాడకం వల్ల పన్ను ఎగవేతదారులు తగ్గుతున్నారు. ప్రతినెలా జి ఎస్ టి వసూళ్లు లక్షన్నర కోట్ల రూపాయలకు పైగా నమోదవుతుండటం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వద్ద మౌలిక సదుపాయాల కల్పనకు నిధుల కొరత లేకుండా పోయింది.అలాగే, కార్పొరేట్ పన్నుల తగ్గింపు వల్ల దేశీయంగా కంపెనీలు తమ లాభాలను తిరిగి పెట్టుబడిగా పెట్టడానికి ఆసక్తి చూపుతున్నాయి.

**డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్:** 'డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్' (డి పి ఐ ) ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచింది. ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓ ఎన్ డి సి ) వంటి వేదికలు చిన్న వ్యాపారులకు ఈ-కామర్స్ దిగ్గజాలతో పోటీ పడే శక్తిని ఇస్తున్నాయి. ఈ డిజిటల్ అనుసంధానత వల్ల వ్యాపార నిర్వహణ వ్యయం తగ్గి, పారదర్శకత పెరిగింది.డిజిటల్ విప్లవం కూడా ఆర్థిక వ్యవస్థకు కొత్త వేగాన్ని ఇచ్చింది. యూపీఐ ద్వారా జరుగుతున్న లావాదేవీలు చిన్న వ్యాపారులను కూడా పద్ధతిబద్ధమైన ఆర్థిక వ్యవస్థలోకి చేర్చాయి. దీనికి తోడు, తయారీ రంగానికి ప్రభుత్వం ఇస్తున్న 'ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్స్' పథకాలు విదేశీ కంపెనీలను భారత్ వైపు ఆకర్షిస్తున్నాయి. ఇవన్నీ కలిసి 2026 నాటికి భారత్‌ను ఒక శక్తివంతమైన దేశంగా మార్చబోతున్నాయి.

**ఎదురవుతున్న సవాళ్లు -అంతర్జాతీయ ముప్పులు** అంతర్గతంగా భారత్ బలంగా ఉన్నప్పటికీ, అంతర్జాతీయంగా కొన్ని సవాళ్లు పొంచి ఉన్నాయని ఆర్బీఐ హెచ్చరించింది. ముఖ్యంగా అమెరికా వంటి దేశాలు విధిస్తున్న కొత్త వాణిజ్య సుంకాలు భారత ఎగుమతులపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మరియు ముడి చమురు ధరల్లో వచ్చే ఒడిదుడుకులు దిగుమతుల ఖర్చును పెంచి, ద్రవ్యోల్బణంపై మళ్ళీ ఒత్తిడి తీసుకురావచ్చు. మరోవైపు, దేశీయంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయాలను మరింతగా పెంచాల్సిన అవసరం ఉందని నివేదిక పేర్కొంది. కేవలం పట్టణ ప్రాంతాల్లోనే వృద్ధి పరిమితం కాకుండా, వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు ప్రవేశపెట్టి గ్రామీణ డిమాండ్‌ను స్థిరీకరించడం ఒక సవాలుగా మారింది. అలాగే, మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం ద్వారా మాత్రమే పెరుగుతున్న జనాభాను ఆర్థిక వృద్ధికి వనరుగా మార్చుకోగలమని ఆర్బీఐ సూచించింది.

**రూపాయి స్థిరత్వం :** 2026 నాటికి భారత రూపాయి అంతర్జాతీయ మార్కెట్లో మరింత స్థిరంగా ఉండబోతోందని నివేదిక అంచనా వేసింది. భారత్ వద్ద ఉన్న 686 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలు ఏ రకమైన ఆర్థిక సంక్షోభాన్ని అయినా తట్టుకోవడానికి సరిపోతాయి. ఈ నిల్వలు రూపాయి విలువను కాపాడటమే కాకుండా, విదేశీ పెట్టుబడిదారులకు భారత మార్కెట్ పట్ల నమ్మకాన్ని కలిగిస్తున్నాయి. ఆర్థిక వృద్ధి రేటు బాగున్నప్పటికీ, పెరుగుతున్న జనాభాకు తగినట్లుగా ఉపాధి అవకాశాలను సృష్టించడం ఒక నిరంతర సవాలుగా మిగిలింది. 2026 నాటికి భారత యువతకు గ్లోబల్ మార్కెట్ అవసరాలకు తగ్గట్లుగా 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' మరియు 'మెషిన్ లెర్నింగ్' వంటి రంగాల్లో నైపుణ్యం కల్పించాల్సి ఉంటుంది. కేవలం డిగ్రీలే కాకుండా, వృత్తిపరమైన నైపుణ్యాలు ఉన్నప్పుడే దేశం 'డెమోగ్రాఫిక్ డివిడెండ్'ను పూర్తిగా వాడుకోగలదు.అలాగే ప్రపంచవ్యాప్తంగా సరఫరా గొలుసులో వచ్చే అంతరాయాలు మరియు ఆహార భద్రత వంటి అంశాలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆర్బీఐ సూచించింది. దేశీయంగా తయారీ రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా మాత్రమే మనం విదేశీ షాక్‌ల నుండి రక్షణ పొందగలం. ఈ సవాళ్లను అధిగమిస్తూ, స్థిరమైన సంస్కరణలతో ముందుకు సాగితే 2026 నాటికి భారత్ ఆర్థికంగా ఒక తిరుగులేని శక్తిగా అవతరిస్తుంది.ఆర్బీఐ తాజా నివేదిక భారత్ ఒక సువర్ణ యుగం దిశగా అడుగులు వేస్తోందని చెబుతోంది. సరైన విధాన నిర్ణయాలు, స్థిరమైన ద్రవ్యోల్బణం మరియు పెరుగుతున్న పెట్టుబడుల వల్ల 2026 నాటికి భారతదేశం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఒక తిరుగులేని శక్తిగా అవతరించడం ఖాయంగా కనిపిస్తోంది. సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ, సంస్కరణలను కొనసాగించడంపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంది.

# సుస్థిర అభివృద్ధికి సుపరిపాలనే ప్రాణాధారం

భారతదేశం వంటి విశాలమైన ప్రజాస్వామ్య దేశంలో అభి, వృద్ధి అనేది కేవలం గణాంకాలకు పరిమితం కాకూడదు. అది ప్రతి పౌరుడి జీవన ప్రమాణాల్లో ప్రతిబింబించాలి. ఈ లక్ష్య సాధనకు 'సుపరిపాలన' అనేది ఒక సాధనం మాత్రమే కాదు, అది ఒక అనివార్యమైన పునాది. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ఆశయా లకు అనుగుణంగా, ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు సేవకుడిగా మారినప్పుడే దేశం అగ్రగామిగా నిలుస్తుంది. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవాలన్నా, సామాజిక న్యాయాన్ని స్థాపించాలన్నా పారదర్శకమైన పాలన ఒక్కటే మార్గం.

**చాణక్యుని రాజనీతి నుండిఆధునిక ప్రజాస్వామ్యం వరకు:**

పరిపాలన పట్ల భారతీయ దృక్పథం వేల ఏళ్ల నాటిది. కౌటి ల్యుడు తన 'అర్థశాస్త్రం'లో ప్రతిపాదించిన సిద్ధాంతాలు నేటి ఆధునిక ప్రభుత్వాలకు కూడా దిక్సూచిగా నిలుస్తాయి. "ప్రజ ల కష్టాల్లోనే రాజు కష్టం, ప్రజల సుఖంలోనే రాజు సుఖం ఉంటుంది" అనే సూత్రం పాలనలో జవాబుదారీతనాన్ని నొక్కి చెబుతుంది. నాటి రాజధర్మం నేడు రాజ్యాంగబద్ధమైన పాలనగా రూపాంతరం చెందింది. అధికారం అనేది ఆజ్ఞా పించడానికి కాదు, అంకితభావంతో సేవ చేయడానికి అనే భావన బలంగా నాటుకున్నప్పుడే వ్యవస్థలో మార్పు మొదలవుతుంది.

**?సుస్థిర అభివృద్ధికి సుపరిపాలన వెన్నెముక:**

పర్యావరణాన్ని కాపాడుకుంటూ, భవిష్యత్ తరాల అవసరాలకు విఘాతం కలగకుండా సాగించే అభివృద్ధే సుస్థిర అభివృద్ధి. దీనిని సాధించడంలో సుపరిపాలన కీలక పాత్ర పోషిస్తుంది. వనరుల పంపిణీలో పారదర్శకత లేకపోతే, అభివృద్ధి కేవలం కొందరికే పరిమితమై, సామాజిక అసమానతలు పెరుగుతాయి. బలమైన పాలనా వ్యవస్థ ఉన్నచోట మాత్రమే పెట్టుబడులు వస్తాయి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఆర్థిక వ్యవస్థ సుస్థిరంగా ఉంటుంది. అవినీతి రహితమైన పారిశ్రామిక విధానాలు, పర్యావరణ అనుకూల నిర్ణయాలు సుపరిపాలనలో అంతర్భాగం.

**?సామాజిక న్యాయం మరియు సమ్మిళిత వృద్ధి:**

?సమాజంలోని అట్టడుగు వర్గాలకు, మైనారిటీలకు, మహి ళలకు సమాన అవకాశాలు కల్పించడమే సమ్మిళిత వృద్ధి. సుపరిపాలన అనేది కేవలం మెజారిటీ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం మాత్రమే కాదు, బలహీన వర్గాల గొంతుకకు విలువనివ్వడం కూడా. విద్య, వైద్యం వంటి ప్రాథమిక రంగాలు వ్యాపార వస్తువులుగా మారకుండా, ప్రతి పేదవాడికి అందుబాటులో ఉండేలా చూడటం ప్రభుత్వ బాధ్యత. సామాజిక న్యాయం అనేది ఒక నినాదంగా కాకుండా, క్షేత్రస్థాయిలో అమలు కావాలంటే పాలనా యంత్రాంగం నిష్పాక్షికంగా వ్యవహరించాలి.

**డిజిటల్ విప్లవం – ఇ-గవర్నెన్స్ పాత్ర:**

నేటి ఆధునిక యుగంలో సుపరిపాలనకు 'ఇ-గవర్నెన్స్' ఒక శక్తివంతమైన ఆయుధంగా మారింది. సాంకేతికతను ఉప యోగించుకోవడం ద్వారా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరుతున్నాయి. సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులకు లభించిన అధి,కారం వ్యవస్థలో జవాబుదారీతనాన్ని పెంచింది. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా, ఒక్క క్లిక్‌తో సేవలు అందడం అనేది పారదర్శకతకు నిదర్శనం. డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలు పాలనను ప్రజల ముంగిట కు చేర్చడమే కాకుండా, అవినీతికి అడ్డుకట్ట వేస్తున్నాయి.

**ప్రస్తుత సవాళ్లు- అధిగమించే మార్గాలు:**



సుపరిపాలన దిశగా మనం అడుగులు వేస్తున్నప్పటికీ, మన ముందు అనేక సవాళు ఉన్నాయి. రాజకీయాల్లో పెరుగు తున్న నేర ప్రవృత్తి, అధికార వికేంద్రీకరణలో లోపాలు, మరి యు న్యాయ వ్యవస్థలో జరుగుతున్న జాప్యం మన ప్రగతిని అడ్డుకుంటున్నాయి. వీటిని అధిగమించాలంటే వ్యవస్థాగత మైన సంస్కరణలు అవసరం. పోలీసు సంస్కరణలు, ఎన్ని కల సంస్కరణలు మరియు పరిపాలనా సంస్కరణలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. కేవలం చట్టాలు చేస్తే సరిపోదు, వాటి అమలులో చిత్తశుద్ధి ఉండాలి.

**పౌర భాగస్వామ్యమే ప్రాణం:**

సుపరిపాలన అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమేకాదు, అదిప్రతి పౌరుడి హక్కు, బాధ్యత. ప్రజలు చైతన్యవంతులై, పాలనలో క్రియా శీలకం గా పాల్గొన్నప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. 'సబ్ కా సాత్ – సబ్ కా వికాస్' (అందరి సహకారం – అం దరి అభివృద్ధి) అనే స్ఫూర్తితో ముందుకు సాగితేనే భారతదే శం ఆర్థికంగా, సామాజికంగా బలోపేతమవుతుంది. సుపరి పాలనే పునాదిగా నిర్మితమయ్యే నవ భారతం, ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందనడంలో సందేహం లేదు.

**జనక మోహన రావు దుంగ8247045230**

# క్రిస్మస్ ఈవ్ - క్రీస్తు పుట్టిన శుభ రాత్రి !



క్రిస్మస్ పర్వదినం 25 డిసెంబర్ ముందు రోజు శుభ సాయంకాల గడియల్లో నిర్వహించుకునే ఆనందాల వెలుగుల పండుగను "క్రిస్మస్ ఈవ్"గా పెద్ద ఎత్తున జరుపుకుంటారు. 24 డిసెంబర్ రాత్రి జీసస్ క్రీస్తు పుట్టిన సందర్భంగా పశ్చిమ దేశాలు క్రిస్మస్ ఈవ్ వేడుకల్లో కుటుంబాలు, మిత్రులు సంతోష హరివిల్లుల మధ్య జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. క్రిస్మస్ ఈవ్ మధ్య రాత్రి జీసస్ జన్మించడంతో "పవిత్ర రాత్రి (హోలీ నైట్), శుభ రాత్రి (గుడ్ నైట్) లేదా నిశ్శబ్ద రాత్రి (సైలెంట్ నైట్),
పవిత్ర రాత్రి (హోలీ నైట్)గా ప్రార్థనలు, గీతాలాపనలు, శుభాకాంక్షలు తెలుపుకోవడం లాంటి ఉత్సవాలను నిర్వహిస్తారు.

**జీసస్ జనన శుభ గడియలు:** శీతాకాల గాలుల నడుమ భక్తి ప్రపత్తులతో క్రిస్టియన్లు క్రిస్మస్ ఈవ్ వేడుకలను హృదయపూర్వకంగా జరుపుకోవడం, వీధులను విద్యుత్తు కాంతులతో అమర్చడం, సాంప్రదాయబద్ధంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేయడం ఆనవాయితీగా వస్తున్నది. మేరీ కన్యకు బెత్లహామ్‌లో క్రిస్మస్ ఈవ్ ఘడియల్లో జీసస్ జన్మించడం, సాంప్రదాయ కార్యక్రమాన నిర్వహణ, 25 డిసెంబర్ రోజున పెద్ద ఎత్తున జరుపుకునే క్రిస్టమస్ వేడుకలకు భారీ ఏర్పాట్లు చేసుకోవడం జరుగుతుంది. ఆధునిక యుగంలో క్రిస్మస్ ఈవ్ వేడుకలను 24 డిసెంబర్ రాత్రి పలు రుచులతో భోజనాలు, గృహ అలంకరణలు, కానుకలను సిద్ధం చేసుకోవడం, క్రిస్మస్ ఆధారిత సినిమాలు చూడడం లాంటివి భక్తితోనిర్వహించుకోవడం కనిపిస్తుంది. తమ ఆరాధ్య దైవమైన జీసస్ పుట్టిన రాత్రి వేళ, అనగా క్రిస్మస్ ఈవ్ వేళల్లో క్రిస్టియన్లు భక్తి ప్రపత్తులతో "క్రిస్మస్ ఈవ్" వేడుకలను మధ్య రాత్రి వరకు ఘనంగా నిర్వహించడం, కాలానుగుణంగా పర్వదిన వేడుకల సంప్రదాయాలు మారుతూ ఉండడం గమనిస్తున్నాం. క్రిస్మస్ ఈవ్ శుభ ఘగడియల్లో క్రిస్టియన్ సోదరసోదరీమణులకు పర్వదిన శుభాకాంక్షలు తెలియజేద్దాం, సర్వమత సారం ఒక్కటే అని రుజువు చేద్దాం.

**ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి 9949700037**

# ప్రభుత్వ భూములను కాపాడలేని ప్రభుత్వాలు

ప్రజలను కాపాడటానికి , సౌకర్యాలు కల్పించటానికి , ప్రజలజీవితాలు బాగుపరచటానికివిద్య వైద్యరంగాలూ , బాగుపరచటానికి , ముఖ్యంగా దొంగలనుండి కాపాడటానికి రక్షణవ్యవస్త , రెవిన్యూ వ్యవస్త రంగాలలోపని చెయ్యటానికి ఉద్యోగ వ్యవస్థలను ఏర్పరచి , వారికి పన్నులరూపంలోవచ్చిన ధనాన్ని జీతాలుగాయిస్తూ ప్రభుత్వాలను ఏర్పరచుకున్నాము.అయితే అది సరిగాజారుతుందా ! !!నెల్లూరుజిల్లా గుడ్లూరు మండలంలో ఒక దొంగస్వామి ప్రభుత్వభూములు ఆక్రమించి అశ్రమంపేరుతో 25 సంవత్సరలుగా మోసంచేస్తున్నాడు .మూడెకరాలు అటవీభూమి , పదెకరాలుచెరువుపోరంబోకు ఆక్రమించి అనాధపిల్లల స్కూల్ అని చెప్పి యజ్ఞాలుయాగాలు చేస్తున్నడు.తిరుపతిజిల్లాలో కల్కి అనేవాడు అటవీభూమిలాక్రమించి 20 సంవత్సరాలుగా అశ్రమంపేరుతో మోసంచేస్తున్నాడు..వీరిని తన్నితరిమేసి భూములుస్వాధీనం చేసుకోలేని ప్రభుత్వాలు ప్రజలను ఏమిపాలిస్తాయి .తిరుపతిజిల్లాలో పెద్దిరెడ్డి అటవీభూములను ఆక్రమించాడని రంకెలువేసిన అటవీశాఖామంత్రి ఈదొంగలవిషయంలో ఎందుకుమౌనం వహిస్తున్నాడు గతప్రభుత్వం స్వరూపనంద అనేదొంగస్వామికి విశాఖదగ్గర భూములిచ్చిందని ఆజీవోని రద్దుచేసిన ప్రభుత్వము ఈదొంగ స్వాముల విషయంలో ఎందుకు పట్టించుకోదు రెండు జిల్లాలలో అధికారులు అశ్రమంవారితో కుమ్మక్కై దొంగలకు కొట్లాదిరూపాయల భూమిని దారాదత్తం చేసేందుకు రకరకాలుగా ప్రయత్నాలుచేస్తున్నారు.దాదాపు పాతికసంవత్సరాల నుండి ఈదొంగలు ఆక్రమించిన భూములనే స్వాధీనం చేసుకోలేని చెతగాని ,అసమర్ధ చెత్త అధికారులు , పాలకులు ఇంకాప్రజలను ఏమిపాలిస్తారు అని చుట్టుప్రక్కల జనం ప్రభుత్వాన్ని అనుమానిస్తున్నారు.

**నాళ్ళెవెంకట సుబ్బయ్య**
**92906 17819**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు
గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని
పంపవలసినదిగా మనవి
మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ప్రజల ప్రాణాల కంటే పన్నులే ముఖ్యమా?

**ఎయిర్ ప్యూరిఫైయర్లపై జీఎస్టీ తగ్గించవచ్చు కదా? - ఢిల్లీ వాయు కాలుష్యంపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం- వివరణ ఇవ్వాలని కేంద్రానికి ధర్మాసనం ఆదేశం**




న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలోని నెలకొన్న అత్యవసర వాయుకాలుష్య పరిస్థితులపై ఢిల్లీ హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. మనం రోజుకు సగటున 21వేల సార్లు శ్వాస తీసుకుంటాం. ఈ విషపూరిత వాయువులు పీల్చడం వల్ల కలిగే నష్టాన్ని ఒకసారి అంచనా వేయండి. దేశరాజధాని నగరంలో గాలి నాణ్యత ఇంత దారుణంగా పడిపోయిన తరుణంలో కూడా ఎయిర్ ప్యూరిఫైయర్లపై ఇంకా 18 శాతం జీఎస్టీని ఎందుకు వసూలు చేస్తున్నారు అని ధర్మాసనం ప్రశ్నించింది. ప్రస్తుతమున్న తీవ్ర వాయుకాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎయిర్ ప్యూరిఫైయర్లను వైద్య పరికరాలుగా గుర్తించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై చీఫ్ జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ, జస్టిస్ తుషార్ రావు గెడెలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.

**ప్రజలు మరణించిన తరువాత స్పందిస్తారా? :** అయితే ఈ అంశంపై స్పందించేందుకు కేంద్ర ప్రభుత్వం మరింత సమయం కోరగా, ఢిల్లీ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. సమయం అంటే ఎప్పుడు? వేల సంఖ్యల ప్రజలు చనిపోయిన తర్వాత స్పందిస్తారా? నగరంలోని ప్రతి పౌరుడికి స్వచ్ఛమైన గాలిని అందించాల్సిన బాధ్యత మీపై ఉంది. కానీ మీరు అందులో పూర్తిగా విఫలమయ్యారు. కనీసం ఎయిర్ ప్యూరిఫైయర్లనైనా అందుబాటులోకి తీసుకురావడం కనీస బాధ్యత కాదా? అని ధర్మాసనం ప్రశ్నించింది. అవసరమైతే జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఏ) కింద తాత్కాలిక పన్ను మినహాయింపు ఎందుకు ఇవ్వకూడదు? అని ధర్మాసనం పేర్కొంది. దీనిపై కేంద్రం తన ప్రతిపాదనలను ఈ రోజే కోర్టుకు వివరాలించాలని ఆదేశించింది.

**పిటిషనర్ వాదన ఇదే!** అడ్వకేట్ కపిల్ మదన్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఢిల్లీ వాయుకాలుష్యంతో మగ్గిపోతున్న ఈ తరుణంలో ఎయిర్ ప్యూరిఫైయర్లు ఇకపై విలాస వస్తువులు కాదు, కేవలం ప్రాణాలు కాపాడే అత్యవసర పరికరాలు అని అందులో పేర్కొన్నారు. అయితే వీటిపై జీఎస్టీ 18 శాతం ఉండడం వల్ల అవి సామాన్యులకు భారంగా మారాయని అన్నారు. 2020లో కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం, శ్వాసకోశ సంబంధిత సమస్యలను నివారించే ఈ పరికరాలను వైద్య పరికరాలుగా గుర్తించి, వాటిపై జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని కోరారు.

# ముంబయి మేయర్ పీఠం మాదే

**- 20 ఏళ్ల తర్వాత ఏకమైన ఠాక్రే సోదరులు- మున్సిపల్ ఎన్నికల్లో కూటమిగా పోటీచేయనున్న శివసేన, ఎంఎన్ఎస్- బాల్ ఠాక్రే సమాధి వద్ద నివాళులు అర్పించిన ఠాక్రే సోదరులు**



ముంబై : మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం జరిగింది. దాదాపు 20 ఏళ్ల తర్వాత ఠాక్రే సోదరులు ఏకమయ్యారు. శివసేన అధినేత బాలాసాహెబ్ ఠాక్రే ఉన్నప్పుడే 2005లో ఆ పార్టీని వీడిన రాజ్ ఠాక్రే, ఇప్పుడు మరోసారి ఉద్ధవ్ ఠాక్రేతో జట్టు కట్టారు. ముంబయిలో నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఉద్ధవ్-రాజ్‌ఠాక్రేలు జనవరి 15న జరిగే బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని అధికారికంగా ప్రకటించారు. దేశ ఆర్థిక రాజధాని ముంబయి మేయర్ పదవి తమదేనని శివసేన యుబిటి చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే, మహారాష్ట్ర నవనిర్మాణ్‌సేన అధినేత రాజ్‌ఠాక్రేలు ధీమా వ్యక్తంచేశారు.

**శిందే-శివసేన-బీజేపీలతో అసంతృప్తిగా ఉన్న నేతలంతా తిరిగి రావాలి**

అదే రోజు జరిగే నాశిక్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కోసం ఇప్పటికే రెండు పార్టీల మధ్య స్థానాల సర్దుబాటు చర్చలు పూర్తయ్యాయని 20 ఏళ్ల తర్వాత ఒక్కటైన ఠాక్రే సోదరులు ప్రకటించారు. త్వరలో ముంబయికి తమ పార్టీల నుంచి మరాఠీ మేయర్ రాబోతున్నారని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఉత్తర్‌ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఇచ్చిన బటేంగే తో కాటేంగే నినాదాన్ని జపించిన ఉద్ధవ్‌ఠాక్రే, ఐక్యత లోపిస్తే పరిస్థితి వినాశకరంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. శిందే-శివసేన-బీజేపీలతో అసంతృప్తిగా ఉన్న నేతలంతా తిరిగి తమ పార్టీల్లో చేరాలని రాజ్‌ఠాక్రే పిలుపునిచ్చారు.

**20 ఏళ్ల తర్వాత ఏకమైన ఠాక్రే సోదరులు**

2005లో శివసేన అధినేత బాల్‌ఠాక్రే బతికి ఉన్నప్పుడు ఉద్ధవ్, రాజ్‌లు విడిపోయారు. అప్పట్లో ఉద్ధవ్‌ను కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బాల్ ఠాక్రేను నియమించడంపై అసంతృప్తితో రాజ్, శివసేనను వీడి, ఎన్ఎంసి పార్టీని స్థాపించారు. తర్వాత మహారాష్ట్ర రాజకీయాల్లో అనేక మార్పులు వచ్చాయి. ఉద్ధవ్ నేతృత్వంలో శివసేన తమ సిద్ధాంతాలకు దగ్గరగా ఉన్న బీజేపీని విడిచిపెట్టి కాంగ్రెస్‌తో చేతులు కలిపింది. తర్వాత మహారాష్ట్రలో బీజేపీ బలోపేతం కావడం, శివసేనను ఏక్‌నాథ్ శిందే రెండు వర్గాలుగా చీల్చడం వంటి కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహారాష్ట్ర ప్రజలు కాంగ్రెస్, శివసేన-, శరద్‌పవార్ నేతృత్వంలోని మహావికాస్ అఘాడీని తిరస్కరించారు. ఈ క్రమంలో మరాఠీ భాష ప్రాధాన్యానికి సంబంధించిన పరిణామాలు వీరిద్దరిని మళ్లీ దగ్గరకు చేర్చాయి. 20 ఏళ్ల తర్వాత మళ్లీ వారిద్దరు ఒక్కడవడం మహారాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది.

**ఇద్దరు సోదరులకు దూరంగా కాంగ్రెస్**

ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ ఆర్థికంగా దేశంలోనే అతిపెద్దది. ముంబయి బడ్జెట్ కేరళ రాష్ట్ర బడ్జెట్‌కు సమానం. ముంబయి మున్సిపల్ కార్పొరేషన్‌పై నియంత్రణ సాధించడం అత్యంత కీలకంగా మారడంతో ఉద్ధవ్, రాజ్ జట్టు కట్టారు. మరోవైపు హిందీ మాట్లాడే ఓటర్లను దూరం చేసుకోకుండా ఉండేందుకు కాంగ్రెస్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఈ ఇద్దరు సోదరులకు దూరంగా ఉండనుంది. ఈ ఎన్నికలు ఠాక్రే బ్రాండ్ పేరుకు ముంబయి ఓటర్లు ఎంత ప్రాధాన్యం ఇస్తారో తెలియజేస్తాయి. అందుకే యావత్ దేశం దృష్టి ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలపై కేంద్రీకృతమై ఉంది.

**28 కార్పొరేషన్లకు జనవరి 15న పోలింగ్**

కాగా, బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు 28 కార్పొరేషన్లకు జనవరి 15న పోలింగ్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. అలాగే 32 జిల్లాల కౌన్సిళ్లు, 336 పంచాయతీ సమితులకు ఒకేవిడతలో ఓటింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేయనున్నట్లు స్పష్టం చేశాయి. ఇదొక చరిత్రాత్మక ప్రారంభమని ఉద్ధవ్ పార్టీ నేత సంజయ్ రౌత్ అభివర్ణించారు.



# ఎప్‌స్టీన్ ఫైల్స్ : మరో విడత రిలీజ్

**330వేల పేజీల పత్రాలు వెలుగు చూసిన వైనం - ట్రంప్ పై ఆరోపణలను ఖండించిన న్యాయశాఖ**

వాషింగ్టన్ : ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణానికి సంబంధించి మరో 30 వేల పేజీల డాక్యుమెంట్లను అమెరికా న్యాయశాఖ విడుదల చేసింది. అయితే ఈ ఫైళ్లల్లో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్పై ఉన్న కొన్ని ఆరోపణలు పూర్తిగా అసత్యమని న్యాయశాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

ట్రంప్‌పై ఉన్న ఆరోపణలు నిరాధారమైనవి. అవి నిజమై ఉంటే ఇప్పటికే ఆయనపై ఆయుధాల్లా వాడేవారు. 2020 అధ్యక్ష ఎన్నికలకు ముందే ఈ ఆరోపణలను ఎఫ్బీఐకి అందజేశాం. అయినప్పటికీ వాటికి ఎలాంటి విశ్వసనీయత లేదు. ఎప్స్టీన్ బాధితుల గోప్యతను కాపాడే నిబంధనలతోనే ఈ పత్రాను విడుదల చేస్తోంది. ఇక డాక్టర్ లారీ నాసర్‌కు పంపినట్లు చెబుతున్న ఎప్స్టీన్ లేఖ పూర్తిగా నకిలీ అని ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్బీఐ) తేల్చింది. లేఖలోని రాత ఎప్స్టీన్ హస్తాక్షరాలతో సరిపోలేదు. ఎప్స్టీన్ మృతి చెందిన మూడు రోజుల తర్వాతే లేఖకు పోస్టుముద్ర ఉంది. లేఖపై ఉన్న రిటర్న్ అడ్రస్‌లో ఎప్స్టీన్ జైలులో ఉన్న వివరాలు, ఖైదీ నంబర్ లేవు. ఇవి రిటర్న్ చేయడానికి తప్పనిసరి. ఈ కారణాలతోనే ఆ లేఖను అప్పట్లోనే అనుమానాస్పదంగా గుర్తించి ఎఫ్బీఐకు పంపింది. చట్టం, పారదర్శకత పట్ల మా నిబద్ధత కారణంగానే ఈ పత్రాలను విడుదల చేస్తున్నాం అని న్యాయశాఖ ఎక్స్‌పోస్టో రాసుకొచ్చింది.

న్యాయశాఖ విడుదల చేసిన డాక్యుమెంట్లలో ట్రంప్ 1995లో స్థాపించిన మార్-ఎ-లాగో క్లబ్‌కు 2021లో జారీ చేసిన సమన్లు కూడా ఉన్నాయి. ఇవి ఎప్స్టీన్ మాజీ స్నేహితురాలు, దోషిగా తేలిన ఘిస్లేన్ మ్యాక్స్వెల్పై దర్యాప్తులో భాగం. డాక్యుమెంట్లలో, 2019లో ఎప్స్టీన్ మృతి చెందిన నెలలోనే, శిక్ష అనుభవిస్తున్న లైంగిక నేరస్థుడు లారీ నాసర్‌కు పంపినట్లు చెపుతున్న ఒక లేఖ కూడా ఉంది. ఈ లేఖపై జె ఎప్స్టీన్ అనే సంతకం ఉంది. అయితే ఆ లేఖలో ట్రంప్ పేరును ప్రస్తావించకుండా అనే పదాలు ఉన్నాయి.

**ఎప్స్టీన్ ప్రైవేట్ జెట్లో ట్రంప్ ప్రయాణం!**

ఇక 2020లో ఫెడరల్ ప్రాసిక్యూటర్ల నుంచి వచ్చిన ఓ రహస్య ఈ-మెయిల్ గురించి కూడా తాజాగా విడుదల చేసిన ఫైళ్లల్లో ఉంది. ఇందులో ఎప్‌స్టీన్‌కు సంబంధించి ప్రైవేట్ జెట్‌లో ట్రంప్ అనేకసార్లు ప్రయాణించినట్లు వెల్లడైంది. 1993-96 మధ్యలో ట్రంప్ దాదాపు ఎనిమిదిసార్లు ఇందులో ప్రయాణించారని తెలిసింది. ఇక, తాజా ఫైళ్లలో అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్, పాప్‌స్టార్ మైఖేల్ జాక్సన్‌ల పేర్ల ప్రస్తావన కూడా ఉంది. సంపన్నుల కోసం మైనర్‌బాలికల అక్రమ రవాణా, వారితో వ్యభిచారం చేయించడం వంటి నేరాలకు జెఫ్రీ ఎప్‌స్టీన్ పాల్పడ్డాడు. ఫ్లోరిడా రాష్ట్రంలోని ఓ ప్రైవేట్ ఎస్టేట్‌లో జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్‌ను నడుపుతున్నాడనే సమాచారం 2005 మార్చిలో వెలుగుచూసింది. 14 ఏళ్ల బాధిత యువతి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం బయటపడింది. తమ కుమార్తెను ఎప్‌స్టీన్ లైంగికంగా వేధించాడని వారు ఫిర్యాదు చేశారు. జెఫ్రీ ఎప్‌స్టీన్ ఒక బడా ఫైనాన్షియర్. అతడే ఈ రాకెట్‌ను నడిపేవాడని దర్యాప్తులో గుర్తించారు. దీంతో 2006 జులైలో ఎప్‌స్టీన్‌ను అరెస్టు చేశారు. అప్పట్లో అతడు 13 నెలలు జైలులో ఉన్నాడు. అనంతరం విడుదలయ్యాడు. మళ్లీ 2019 జులై 6న ఎప్‌స్టీన్‌ను న్యూయార్క్‌లో అరెస్టు చేశారు. 2019 ఆగస్టు 10న జైలులోనే అనుమానాస్పద స్థితిలో అతడు చనిపోయాడు. ఎప్‌స్టీన్ జైలులో ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు వెల్లడించారు. ఎప్‌స్టీన్‌కు అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్‌క్లింటన్, ప్రస్తుత అధ్యక్షుడు ట్రంప్, బ్రిటన్ యువరాజు ప్రిన్స్ ఆండ్రూ, మైకేల్ జాక్సన్ వంటి ప్రముఖులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ట్రంప్ అధికారంలోకి వచ్చాక కేసు విచారణను ప్రభావితం చేస్తున్నారని విమర్శలు వచ్చాయి. దీంతో శుక్రవారం అర్ధరాత్రి నుంచి రాబోయే కొన్ని వారాల పాటు ఎప్‌స్టీన్ ఫైల్స్ విడుదల ప్రక్రియ కొనసాగుతుందని ఇటీవల అమెరికా న్యాయశాఖకు తెలిపింది.

# హిందువులు కనీసం నలుగురు పిల్లలను కనాలి

**హిందుస్థాన్ను పాకిస్థాన్గా మార్చాలని చూస్తున్న కొంతమంది కుట్ర-వాటిని తిప్పికొట్టేందుకు అంతా సన్నద్ధా కావాలి- బీజేపీ మాజీ ఎంపీ నవనీత్ రాణా ఆసక్తికర వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ : బీజేపీ నేత, అమరావతి మాజీ ఎంపీ నవనీత్ రాణా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హిందువులు కనీసం ముగ్గురు లేదా నలుగురు పిల్లలకు జన్మనివ్వాలని సూచించారు. ఎక్కువ మంది పిల్లలను కని హిందుస్థాన్ను పాకిస్థాన్గా మార్చాలని చూస్తున్న కొంత మంది కుట్రలను తిప్పికొట్టాలని ఆమె అన్నారు. హిందువలందరికీ నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. కొంతమంది బహిరంగంగానే నాకు నలుగురు భార్యలు, 19 మంది పిల్లలు ఉన్నారని చెబుతున్నారు. మనం కూడా కనీసం ముగ్గురు లేదా నలుగురు పిల్లలకు జన్మనివ్వాలి. ఆయన మౌలానా లేదా మరెవరో నాకు తెలియదు. కానీ, అతడు నాకు నలుగురు భార్యలు, 19 మంది పిల్లలు ఉన్నారని చెప్పాడు. వారు అధిక సంఖ్యలో పిల్లల్ని కని హిందుస్థాన్ను పాకిస్థాన్గా మార్చాలని చూస్తున్నారు. ఇలాంటి సమయంలో మరి మనమెందుకు ఒకే పిల్లాడికే పరిమితమవ్వాలి. మనం కూడా ముగ్గురు లేదా నలుగురు పిల్లలను కనాలి. ఎందుకంటే ఇది మతపరమైన విషయం కాదు. రాజకీయ వ్యూహంలో ఒక భాగం అని అన్నారు. నవనీత్ రాణా చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో దుమారం రేపుతున్నాయి. ఆమె వ్యాఖ్యలను కాంగ్రెస్, శివసేన (యూబీటీ) సహా ఇతర విపక్ష నేతలు ఖండించారు. ఇది సమాజంలో విభజనను సృష్టించే బాధ్యతారాహిత్యమైన ప్రకటన అని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎంపీ మాణిక్కం ఠాగూర్ దీనిని పిచ్చి ఆలోచనగా అభివర్ణించారు. జనాభా నియంత్రణపై శాస్త్రీయ దృక్పథం ఉండాలని ఆయన సూచించారు. అయితే ఆమె వ్యాఖ్యలపై బీజేపీ నాయకత్వం నుంచి ఇప్పటి వరకు ఎటువంటి అధికారిక స్పందన రాలేదు.

**క్రమంగా పెరుగుతున్న ముస్లింలు!**

భారతదేశంలో అధికారిక జనగణన ప్రక్రియ ఇంకా జరగాల్సి ఉంది. అయితే అందుబాటులో ఉన్న వివిధ ప్రభుత్వ నివేదికలు, అంతర్జాతీయ సంస్థల అంచనాల ప్రకారం, భారతదేశ జనాభా 2025లో 145-146 కోట్లు ఉంటుందని ఓ అంచనా. (వాస్తవ గణాంకాలు భిన్నంగా ఉండవచ్చు. ఇందులో హిందువులు సుమారు 100 కోట్లు (సుమారు 77-79 శాతం), ముస్లింలు సుమారు 20-21 కోట్లు (సుమారు 14-15 శాతం) ఉండొచ్చని అంచనా. అయితే 1951 నుంచి 2011 వరకు జనాభా పెరుగుదల ధోరణులను చూస్తే, కొన్ని కీలక విషయాలు అర్థం అవుతాయి.

భారతదేశంలో 1951లో హిందువులు 84.1 శాతం ఉండగా, ముస్లింలు కేవలం 9.8 శాతం మంది ఉండేవారు. 1991 నాటికి హిందువులు 81.5 శాతానికి తగ్గగా, ముస్లింలు 12.1 శాతానికి పెరిగారు. 2011 నాటికి హిందువులు 79.8 శాతానికి పడిపోగా, ముస్లింలు ఏకంగా 14.2 శాతానికి పెరిగిపోయారు. అంటే 1951 నుంచి 2011 వరకు ఉన్న గణాంకాలను చూస్తే హిందువుల జనాభా సుమారుగా 4.3 శాతం తగ్గగా, ముస్లింల జనాభా 4.4 శాతం మేర





# హాస్టల్ బాలికల ఆర్గానిక్ స్టార్టప్

**- రూ.20లకే ఫుడ్ ఐటమ్స్- వ్యాపారంతో పాటు సామాజిక సేవ**

న్యూఢిల్లీ విద్యార్థిగా ఉన్నప్పుడు చదువుకోవడం, సరదాగా గడపడటం లాంటివే ఉంటాయి. అలా స్నేహితులతో బయటకు వెళ్తూ ఎంజాయ్ చేస్తుంటారు. ఇంకా హాస్టల్స్లో ఉంటే తోటి విద్యార్థులతో కబుర్లు చెప్పుకుంటూ గడిపేస్తారు. ఎప్పుడెప్పుడు హాలీడేస్ వస్తాయా? ఇంటికి వెళ్లాలా? అనే ఎదురు చూస్తుంటారు. ఇక బిజినెస్ గురించి అయితే ఆలోచించడం కాదు కాదా వాటిని గురించి అసలు పట్టించుకోరు. అయితే గుజరాత్కు చెందిన ఓ బాలికల హాస్టల్ విద్యార్థులు మాత్రం భిన్నంగా ఉన్నారు. చదువుతో పాటు ఓ ప్రత్యేక వ్యాపార మార్గాన్ని అనుసరిస్తున్నారు. ఎర్న్ విత్ లెర్న్ ప్రాజెక్ట్తో బాలికలు హాస్టల్ వెలుపల వారి సొంత ఆర్గానిక్ స్టార్టప్‌ను ప్రారంభించి స్వావలంబన వైపు అడుగులు వేస్తున్నారు. వ్యాపారంతో పాటు సామాజిక సేవను నేర్చుకుంటున్నారు. ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తున్నారు.

**ఆర్గానిక్ స్టార్టప్ :** అమ్రేలీ జిల్లాలోని సావర్కుండలాలో చదువుతున్న కపోల్ గర్ల్స్ హాస్టల్లో ఉంటున్న బాలికలు చదువుతో పాటు ఆర్గానికి వ్యాపారం చేస్తున్నారు. బాలికలు ప్రతి రోజు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరవుతారు. శనివారం, ఆదివారం సాయంత్రం హాస్టల్ వెలుపల ఆర్గానిక్ ఫుడ్ స్టాల్‌ను ఏర్పాటు చేస్తారు. వచ్చే ఆదాయాన్ని విద్య, వసతి, ఆహారం కోసం తోటి బాలికల అవసరాలకు ఉపయోగపడే సంస్థకు విరాళంగా ఇస్తారు. ఈ మొత్తం ప్రయత్నం నో ప్రాఫిట్ - నో లాస్ అనే సూత్రం ఆధారంగా ఈ స్టాల్ను నడుపుతున్నారు. ఇక్కడ బాలికలు వ్యాపార నిర్వహణతో పాటు సామాజిక సేవను నేర్చుకుంటున్నారు. బాలికలు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తున్నారు. ఈ స్టాల్‌లో వడ్డించే అన్ని వంటకాలను బాలికలే తయారు చేస్తారు. ఈ ఆర్గానిక్ స్టాల్ ప్రతి శనివారం, ఆదివారం సాయంత్రం 6:00 నుంచి రాత్రి 10:00 గంటల వరకు తెరిచి ఉంటుంది. సావర్కుండలా పట్టణ ప్రజల నుండి భారీ స్పందన వస్తోంది.

**సామాన్యులకూ పోషకాహారం :** ఎర్న్ విత్ లెర్న్ విధానాన్ని ఉపయోగించి, ప్రతి శనివారం ఆదివారం వివిధ వంటకాలు, పానీయాలను తయారు చేస్తామని విద్యార్థిని రిద్ధి జోగరాణా తెలిపింది. ఖర్జూరం డ్రై ఫ్రూట్స్‌తో వేడి పాలు, తాజా కూరగాయలతో తయారు చేస్తామని మరో విద్యార్థిని శ్రద్ధా రాథోడ్ చెప్పింది. ఆర్గానిక్ వెజిటబుల్ సూప్, ప్రోటీన్ అధికంగా ఉండే బీన్ మిశ్రమం, రవా బర్గర్ ఆయుర్వేద కావో వంటి వంటకాలు ఇక్కడ ప్రజాదరణ పొందాయి. ప్రతి వంటకం కేవలం రూ.20 రూపాయలకు లభిస్తుంది. దాంతో సామాన్యులు కూడా పోషకాలతో స్వచ్ఛమైన ఆహారాన్ని ఆస్వాదించవచ్చు. మేం మా సొంత కాళ్లపై నిలబడటం నేర్చుకుంటున్నాం. మా చదువుల కోసం తల్లిదండ్రులు ఎంతలా కష్టపడుతున్నారో అర్థమవుతుంది. ఇప్పుడు డబ్బు సంపాదించినప్పుడు, దానిని ఎలా ఖర్చులో తెలుస్తుంది. ఈ విధంగా, మేం మా డబ్బును తెలివిగా ఉపయోగించడం నేర్చుకుంటాం. అనవసరమైన ఖర్చులను నివారించాం. ఎర్న్ విత్ లెర్న్ కింద నిరుపాబెన్ షా ఒక ఫుడ్ స్టాల్ను ఏర్పాటు చేశారు. మేం శనివారం, ఆదివారం రెండు రోజులలో ఓపెన్ చేస్తాం అని శ్రద్ధ రాథోడ్ తెలిపింది. :

**స్వావలంబన వైపు అడుగులు**

బాలికలకు వ్యవస్థాపకతను పెంపొందించడమే లక్ష్యంగా దీనిని చేపట్టినట్లు నిరుపాబెన్ తెలిపారు. భవిష్యత్తులో నమ్మకంగా స్వావలంబన వైపు అడుగులు వేసేలా చేయాలని అన్నారు. తక్కువ ధరకే స్వచ్ఛమైన ఉత్పత్తులను అందిస్తున్నారని పేర్కొన్నారు. వ్యాపారంతో పాటు సామాజిక సేవ గురించి నేర్చుకుంటున్నారని చెప్పారు.

# స్వీయ ప్రయోజనాలపై రాజీపడని చైనా

**జాబితాలో అరుణాచల్ ప్రదేశ్ కు చోటు-వెల్లడించిన పెంటగాన్ రిపోర్ట్**

న్యూఢిల్లీ : తాము రాజీపడని ప్రయోజనాల్లో అరుణాచల్‌ప్రదేశ్ ఒకటని చైనా భావిస్తోందని అమెరికా కాంగ్రెస్‌కు ఇచ్చిన నివేదికలో పెంటగాన్ పేర్కొంది . 2049 నాటికి తాను అనుకొంటున్న పూర్వవైభవాన్ని అందుకోవాలన్న లక్ష్యంతో చైనా ఉన్నట్లు తెలిపింది. చైనా తన నాయకత్వ పరిధిని మరింత విస్తరించాలని భావిస్తున్నట్లు పేర్కొంది.

తైవాన్, సెంకాకు ద్వీపాలతో పాటు భారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్ లు బీజింగ్ విస్తృత జాతీయ భద్రతా ప్రణాళికల్లో భాగమైందని వెల్లడించింది. జాతీయ పునరుజ్జీవంలో భాగంగా తైవాన్ వంటి ముఖ్య భూభాగాలను చేర్చుకోవడం కీలకమని బీజింగ్ () భావిస్తున్నట్లు పెంటగాన్ నివేదిక తెలిపింది. జాతీయ పునరుజ్జీవానికి బీజింగ్ మూడు ప్రధాన ప్రయోజనాలను లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది. అందులో చైనా కమ్యూనిస్ట్ పార్టీ ()పై నియంత్రణ, దేశ ఆర్థికాభివృద్ధితో పాటు.. సార్వభౌమాధికారం, ప్రాదేశిక వాదనలు కొనసాగించడం వంటివి అందులో ఉన్నట్లు పేర్కొంది.

వలసదారుల పిల్లలపై విషం కక్కిన ట్రంప్ సలహాదారు సీసీపీ తన పాలనకు దేశం బయట, లోపల నుంచి వచ్చే విమర్శలతో ఎదురయ్యే ముప్పు విషయంలో చాలా అప్రమత్తంగా ఉంటుందని తెలిపింది. తనకు వ్యతిరేకంగా హాంకాంగ్, షింజియాంగ్, టిబెట్, తైవాన్‌లలో ఉండే రాజకీయ నాయకులు, పార్టీలపై బాహ్యశక్తులకు ప్రభావితమైన వేర్పాటువాదులుగా ముద్ర వేసిందని వెల్లడించింది. వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ.. భారత్- చైనా మధ్య కుదిరిన గస్తీ ఒప్పందం గురించి కూడా పెంటగాన్ తన నివేదికలో ప్రస్తావించింది. గతేడాది బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం సందర్భంగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, భారత ప్రధాని మోదీ మధ్య ద్వైపాక్షిక భేటీ ఇరుదేశాల మధ్య సంబంధాల పునరుద్ధరణకు నాంది పలికిందని తెలిపింది. భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలను కొనసాగించడానికి వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి తగ్గిన ఉద్రిక్తతలను ఉపయోగించుకోవాలని చైనా భావిస్తోందని తెలిపింది. అమెరికా-భారత్ సంబంధాలు మరింత బలపడకుండా ఉండేలా జాగ్రత్త పడుతోందని అభిప్రాయపడింది. ఇక, చైనా చర్యలు, వాదనలను భారత్ ఎప్పటికప్పుడూ ఖండిస్తూ వస్తోన్న విషయాన్ని గుర్తుచేసింది.




# కాలిఫోర్నియాలో 30 మంది భారతీయుల అరెస్టు




వాషింగ్టన్ : అమెరికాలోని కాలిఫోర్నియాలో ఇమిగ్రేషన్ చెక్ పోస్టుల వద్ద బోర్డర్ పెట్రోల్ ఏజెంట్లు 49 మంది అక్రమ వలసదారులను అరెస్టు చేసినట్లు యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్పే ర్కొంది. వారిలో 30 మంది భారతీయులు ఉన్నట్లు తెలిపింది. వీరిలో కొందరు కమర్షియల్ ట్రక్ డ్రైవర్ లైసెన్స్‌లతో సెమీ ట్రక్కులు నడుపుతున్నట్లు, మరికొందరు అక్రమంగా నివసిస్తున్నట్లు గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. అమెరికాలో ఇటీవల జరిగిన ట్రక్కు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోవడంతో ట్రంప్ సర్కారు విదేశీ ట్రక్కు డ్రైవర్లకు వర్క్ వీసా లు, కమర్షియల్ డ్రైవింగ్ లైసెన్స్‌ల జారీని ఇప్పటికే నిలిపివేసింది. ప్రస్తుతం వాణిజ్య డ్రైవింగ్ లైసెన్స్‌లతో సెమీ ట్రక్కులను నడుపుతున్న వారిపై దృష్టిసారించింది. ఇందులోభాగంగా నవంబర్ 23 నుంచి డిసెంబర్ 12 మధ్య బోర్డర్ ప్రొటెక్షన్ ఏజెంట్లు నిర్వహించిన ఆపరేషన్‌లో వాణిజ్య డ్రైవింగ్ లైసెన్స్‌లతో సెమీట్రక్కులు నడుపుతున్న 42 మంది అక్రమ వలసదారులను అదుపులోకి తీసుకున్నారు. వారిలో 30 మంది భారత్‌కు చెందినవారు కాగా మిగిలినవారు చైనా, మెక్సికో, రష్యా, తుర్కియే మొదలైన దేశాలకు చెందినవారని అధికారులు వెల్లడించారు.

అనంతరం కాలిఫోర్నియాలోని వాణిజ్య ట్రక్కింగ్ కంపెనీలను లక్ష్యంగా చేసుకొని చేపట్టిన ఆపరేషన్ 'హైవే సెంటినెల్'లో మరో ఏడుగురు అక్రమ వలసదారులను అరెస్టు చేసినట్లు తెలిపారు. దీంతో ఇప్పటివరకు అరెస్టైన వారి సంఖ్య 49కు చేరింది. వలస చట్టాల ఉల్లంఘనలను నివారించడం, దేశంలోని హైవేలను రక్షించడం కోసం ఈ చర్యలు తీసుకుంటున్నామన్నారు.ద

# యూనస్ మెడకు చుట్టుకున్న హాదీ హత్య..

**పారిపోవడం తప్పదంటూ హెచ్చరికలు**



ఢాకా: రాజకీయ అస్థిరత నెలకొన్న బంగ్లాదేశ్‌లో నానాటికీ పరిస్థితులు మరింత దిగజారుతున్నాయి. యువనేత ఉస్మాన్ హాదీ హత్యలో ప్రభుత్వం ప్రమేయం ఉందన్న ఆరోపణలు తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్‌ను చిక్కుల్లో పడేస్తున్నాయి. అదే సమయంలో అవామీ లీగ్ పార్టీపై నిషేధం విధించడంపై అమెరికా ఆందోళన వ్యక్తం చేయడం కూడా యూనస్ సర్కారును ఇబ్బంది పెడుతోంది.

**పారిపోవాల్సి వస్తుంది జాగ్రత్త..!** యువ నాయకుడు, ఇంకిలాబ్ మోంచో నేత షరీఫ్ ఉస్మాన్ హాదీ హత్యతో ఇటీవల తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. దీనిపై హాదీ సోదరుడు తాజాగా సంచలన ఆరోపణలు చేశారు. హాదీ హత్యలో యూనస్ ప్రభుత్వంలోని కీలక వ్యక్తుల హస్తం ఉన్నట్లు ఆరోపించారు. "ఉస్మాన్ హాదీని మీరే (యూనస్ ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ) చంపేశారు. ఈ ఘటనను ఉపయోగించుకొని వచ్చే ఏడాది జరగాల్సిన ఎన్నికలు రద్దు చేయాలని చూస్తున్నారు. నా సోదరుడి హత్యపై వేగంగా దర్యాప్తు జరిపి హంతకులను పట్టుకోవాలి. హాదీకి న్యాయం జరగకపోతే.. మీరు కూడా ఏదో ఒకరోజు బంగ్లాదేశ్‌ను వీడి పారిపోవాల్సిన పరిస్థితి వస్తుంది జాగ్రత్త..!" అని ఉస్మాన్ హాదీ సోదరుడు ఒమర్ హెచ్చరించాడు. విద్యార్థి ఉద్యమంతో గతేడాది షేక్ హసీనా ప్రభుత్వాన్ని గద్దె దించడంలో హాదీ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఆ ఉద్యమంతో హసీనా దేశం వీడాల్సి వచ్చింది. ఆ పరిణామాలను ఉద్దేశిస్తూనే హాదీ సోదరుడు పరోక్షంగా యూనస్‌ను హెచ్చరించారు.

**అమెరికా ఆందోళన..** ఇదిలాఉండగా.. మాజీ ప్రధాని షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీపై బంగ్లాదేశ్ ప్రభుత్వం నిషేధం విధించింది. దీంతో వచ్చే ఏడాది ఎన్నికల్లో ఆ పార్టీ పోటీ చేసే అవకాశం లేకుండా పోయింది. దీనిపై అమెరికా చట్టసభ్యులు కొందరు ఆందోళన వ్యక్తం చేశారు. పారదర్శక, స్వేచ్ఛాయుత విధానంలో ప్రభుత్వాన్ని ఎన్నుకొనే హక్కు బంగ్లాదేశ్ పౌరులకు ఉందని వారు పేర్కొన్నారు. అన్ని రాజకీయ పార్టీలతో కలిసి ఎన్నికలు నిర్వహించేందుకు తాత్కాలిక ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. అవామీ లీగ్‌పై నిషేధాన్ని పునఃసమీక్షించాలని వారు సూచించారు.

**ఆమెను తొలగిస్తారా, లేదా?** మరోవైపు, బంగ్లాదేశ్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి. ఇటీవల పలు మీడియా సంస్థలపై ఆందోళనకారులు దాడి చేసిన సంగతి తెలిసిందే. తాజాగా మరో మీడియా సంస్థకు బెదిరింపులు వచ్చాయి. గ్లోబల్ టీవీ హెడ్ నాజ్నిన్ మున్నీని తొలగించాలని, లేదంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కొందరు బెదిరింపులకు పాల్పడ్డారు.

# రెండు కొత్త విమానయాన సంస్థలకు అనుమతి

**అల్ హింద్, ఫ్లై ఎక్స్‌ప్రెస్ విమాన సంస్థలకు ఎన్ఓసి జారీ- ఇండిగో వివాదం నేపథ్యంలో కేంద్రం నిర్ణయం**




న్యూఢిల్లీ: దేశంలో మరో రెండు విమానయాన సంస్థలకు పౌరవిమానయాన శాఖ అనుమతి ఇచ్చింది. అల్ హింద్, ఫ్లై ఎక్స్‌ప్రెస్ విమాన సంస్థలకు ఎన్ఓసి జారీ చేసింది. ఇప్పటికే అనుమతి పొందిన ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన విమాన సంస్థ శంఖ్ ఎయిర్ త్వరలో సర్వీసులు ప్రారంభించే అవకాశం ఉంది. అల్ హింద్ ఎయిర్ సంస్థను కేరళకు చెందిన అల్‌హింద్ గ్రూప్ ప్రమోట్ చేస్తోంది. ఇండిగో వివాదం నేపథ్యంలో ప్రభుత్వం దేశంలో మరిన్ని విమానయాన సంస్థలను ప్రోత్సహించాలని నిర్ణయించింది. దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతున్నందున మరిన్ని విమానయాన సంస్థలు ఉండాలని భావిస్తోంది. ప్రస్తుతం దేశంలో 9 షెడ్యూల్డ్ క్యారియర్స్ ఉన్నాయి. ఇండిగో, ఎయిరిండియా గ్రూప్ కలిసి దేశంలో 90 శాతం మార్కెట్ షేర్‌ను కలిగి ఉన్నాయి.

# అత్యాచార బాధితురాలి పట్ల ఇంత దారుణమా?

**బెయిల్‌ని వ్యతిరేకిస్తే మీకేంటి ఇబ్బంది - బాధితులపై పోలీసులు దాష్టికాలు**

**కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆవేదన**



న్యూఢిల్లీ : ఉన్నావ్ అత్యాచార కేసులో దోషిగా తేలి, జీవిత ఖైదు అనుభవిస్తున్న కుల్దీప్ సెంగర్ శిక్షను ఢిల్లీ న్యాయస్థానం నిలిపివేయడంపై బాధిత కుటుంబం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఆదేశాలను సుప్రీం కోర్టులో సవాలు చేస్తామని పేర్కొంది. సెంగర్ బెయిల్‌ను వ్యతిరేకిస్తూ బాధితురాలు, ఆమె తల్లి నిరసన చేస్తున్న క్రమంలో వారితో భద్రతా సిబ్బంది వ్యవహరించిన తీరు విమర్శలకు కారణమైంది. పోలీసులు బాధితురాలిని లాక్కెళ్తున్న దృశ్యాలు వైరల్‌గా మారాయి. పోలీసుల తీరుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా సామాజిక కార్యకర్తలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. ఉన్నావ్ బాధితురాలి నిరసనకు సంబంధించిన ఓ వీడియోపై స్పందించిన రాహుల్ గాంధీ.. తనకు అన్యాయం జరిగిందంటూ నిరసన చేస్తున్న ఓ అత్యాచార బాధితురాలి పట్ల ఇలా వ్యవహరించడం సమంజసమేనా..?న్యాయం కోసం గళం వినిపించడమే ఆమె చేసిన తప్పా..? అని ప్రశ్నించారు. అత్యాచార నిందితులకు బెయిల్ రావడం, బాధితులను నేరస్థులుగా చూడటం ఏ రకమైన న్యాయమని నిలదీశారు. ఇటువంటి అమానవీయ సంఘటనలతో మనం కూడా నిర్జీవ సమాజంగా మారుతున్నామన్నారు.

**సుప్రీంలో సవాలు చేస్తాం..** తమ కుటుంబ సభ్యులు, న్యాయవాదులు, సాక్షుల భద్రతను ఇప్పటికే ఉపసంహరించుకున్నారని.. తాజా పరిణామాలు తమ భయాలను మరింత పెంచాయని ఉన్నావ్ అత్యాచార బాధితురాలు మీడియాతో పేర్కొన్నారు. ఇలాంటి కేసుల్లో దోషికి ఇలా బెయిల్ వస్తే.. దేశ మహిళలు సురక్షితంగా ఎలా ఉంటారని ప్రశ్నించారు.





# కలర్స్

LIFE IS A RAINBOW



# నేడు రక్షకుడు లోకాన జనియించె

## వాడవాడలా క్రిస్మస్ వేడుకలకు చర్చిలు సిద్ధం
## విద్యుత్ అలంకరణలతో అందాలు వెదజల్లుతున్న ఆలయాలు
## బాలయేసును సందర్శించేందుకు తరలిన భక్తగణాలు

ప్రేమ, శాంతి, క్షమ, దయ, త్యాగం వంటి సద్గుణాలనే ప్రపంచ మానవాళికి తన సందేశంగా ఇచ్చిన కరుణామయుడైన క్రీస్తు జన్మదినం.. క్రిస్మస్ పర్వదినాన్ని ఆనందోత్సాహాలతో నిర్వహించుకునేందుకు జిల్లావ్యాప్తంగా క్రైస్తవుసిద్ధమయ్యారు. తమ ఇళ్లతో పాటు చర్చి, ప్రార్థనా మందిరాలను అందంగా ముస్తాబు చేశారు. విద్యుద్దీపతోరణాలతో అలంకరించారు. క్రిస్మస్ ట్రీ, ఇతర అలంకరణ సామగ్రిని కొనుగోచేస్తున్నారు. పాలస్తీనా దేశంలోని బేత్లెహేము గ్రామంలోని పశువుల పాకలో ఆ దైవ కుమారుడు జనియించిన వృత్తాంతాన్ని కళ్లకు కట్టేలా ఏర్పాట్లు చేస్తున్నారు. క్రీస్తు జనించిన క్రిస్మస్ సందర్భంగా జరుగుతున్న వేడుకల గురించి ఓ సారి పరిశీలిస్తే....

క్రిస్మస్ అంటే మనసుల్లో ప్రేమను నింపే రోజు. కరుణను గుర్తు చేసే సమయం. ఆశ అనే వెగును మన జీవితాల్లో మళ్లీ వెలిగించే ప్రత్యేకమైన పండుగ. ప్రతి సంవత్సరం డిసెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే క్రిస్మస్, క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన పండుగగా గుర్తింపు పొందింది. అయితే మత పరిమితులను దాటి, క్రిస్మస్ ఈ రోజుల్లో ప్రతి ఒక్కరికీ ఆనందం పంచే గ్లోబల్ పండుగగా మారింది. 2025 క్రిస్మస్ కూడా అదే ఆనందాన్ని కొత్త ఉత్సాహంతో తీసుకురానుంది. ఈ పండుగ వెనుక ఉన్న చరిత్ర ఏమిటి, ఎందుకు అంత ప్రాముఖ్యత ఉంది, ఎలా జరుపుకుంటారు, ప్రపంచవ్యాప్తంగా ఏ ఏ సంప్రదాయాఉన్నాయి అనే విషయాఇప్పుడు వివరంగా చూద్దాం.

**1. కన్యకు జన్మించడం :**
యేసు క్రీస్తు పుట్టుక ఓ అద్భుతమని క్రైస్తవుల మత గ్రంథం బైబిల్ చెబుతోంది. మానవ ప్రమేయం లేకుండా కన్యక గర్భంలో జన్మిస్తాడని ముందే ప్రవక్తప్రకటించినట్లు బైబిల్ పండితుచెబుతారు. నికన్యక గర్భవతియై కుమారుని కనును, ఆయనకు ఇమ్మానుయేలను పేరు పెట్టును అని యెషయా (అనే ప్రవక్త యేసు క్రీస్తు పుట్టుకకు ముందే (700 సంవత్సరాల ముందు) ఈ విషయాన్ని చెప్పినట్లు బైబిల్ స్కాలర్స్ చెబుతారు. ఇందుకు సరిపోలే బైబిల్ గ్రంథంలోని యెషయా 7:14లో ఈ విషయం ప్రవక్త రాసినట్లు చెబుతారు. ఇది రాసిన 700 సంవత్సరాల తర్వాత యేసు క్రీస్తు మేరీ అనే కన్యకకు జన్మించినట్లు చెప్తారు. ఇది యేసు క్రీస్తు పుట్టుక రహస్యంగా చెప్పవచ్చు.

**2. జన్మస్థలంగా బేత్లెహేము :**
యేసు క్రీస్తు పుట్టుకలోని మరో రహస్యం ఆయన ఏ ప్రాంతంలో జన్మిస్తారన్న విషయం. ఆయన ఇశ్రాయెల్‌లోని ప్రధాన పట్టణంలో కాకుండా ఓ చిన్న ఊరిలో జన్మిస్తారని ప్రవక్తచెప్పారు. మీకా అనే ప్రవక్త క్రీస్తు పూర్వమే 8వ శతాబ్దంలో చెప్పిన మాట: నిబేత్లెహేము ఎఫ్రాతా, యూదావారి వేలకొలది కుటుంబములలో నీవు స్వల్పమైనదానవైనను, నా నిమిత్తము ఇశ్రాయేలీయులను ఏలబోవువాడు నీలోనుండి వచ్చునుబీ అతని పుట్టుక పూర్వకాలమునుండి, యుగయుగములనుండి యున్నది అని ప్రవక్త చెప్పినట్లు బైబిల్ పండితుచెప్తారు. మికా అనే ప్రవక్త చెప్పినట్లే యేసు క్రీస్తు బేత్లెహేము అనే ఊరిలో జన్మించారు.

**3. దావీదు వంశంలో పుట్టడం :** యేసు క్రీస్తు ఏ వంశంలో పుడతారన్న విషయం మరో రహస్యంగా క్రైస్తవ పండితుచెప్తారు. యేసు క్రీస్తు, ఇశ్రాయేరాజ్య స్థాపకుడు అయిన దావీదు వంశం నుండి వస్తాడని యిర్మీయా అనే ప్రవక్త చెప్పినట్లు చెబుతారు. నినేను దావీదునకు నీతి చిగురును పుట్టించు దినమువచ్చుచున్నవిబీ ఆయన రాజై ఏ అని బైబిల్‌లో రాయబడిన యిర్మీయా 23:5 వాక్యము యేసు క్రీస్తు పుట్టిన తర్వాత నెరవేరినట్లు చెప్తారు. ఇది క్రీస్తు పూర్వం క్రీ.పూ. 626 -- 586 మధ్య చెప్పినట్లు బైబిల్ పండితుల అభిప్రాయం.

**4. బేత్లెహేము శిశువుల వధ :**
యేసు క్రీస్తు పుట్టినప్పుడు బేత్లెహేము అనే ఊరు హేరోదు రాజు పాలనలో ఉండేది. ఆ సమయంలో కొద్ది మంది జ్ఞానుయూదులకు కొత్త రాజు పుట్టాడు, ఎక్కడ?c అని నాటి రాజైన హేరోదును అడగడం జరుగుతుంది. దీంతో హేరోదు రాజు ఆగ్రహంతో బేత్లెహేము అనే ఊరిలో ఉన్న చిన్న పిల్ల, అందులో మగ పిల్లలను సామూహికంగా చంపడం జరుగుతుంది. ఈ వృత్తాంతం అంతా బైబిల్‌లోని మత్తయి అనే గాస్పల్‌లో చెప్పడం జరుగుతుంది. అయితే, ఇలా జరుగుతుందని ముందుగానే యిర్మీయా అనే ప్రవక్త క్రీస్తు పూర్వం ఏడో శతాబ్దంలోనే రాయడం జరిగిందని బైబిల్ పండితుచెప్తారు. ఇందుకు ఆధారమైన బైబిల్ వాక్యం: నిరామాలో ఒక స్వరము వినబడెను, ఏడ్పును గొప్ప దుఃఖమును కలిగెనుబీ రాహేతన పిల్లల విషయమై ఏడ్చుచున్నది అని సూచనగా ముందే చెప్పారని బైబిల్ పండితుల వ్యాఖ్యానం.

**5. ఈజిప్టుకు వెళ్లడం ఆ తర్వాత తిరిగి రావడం**
హేరోదు చిన్న పిల్లలను సామూహికంగా హత్య చేస్తున్న సమయంలో యేసు క్రీస్తును ఐగుప్తుకు తీసుకెళ్లమని దేవదూత ఆయన తల్లిదండ్రులకు చెప్పడం జరుగుతుంది. ఈ వృత్తాంతం మత్తయి అనే యేసు క్రీస్తు శిష్యుడు తన గాస్పల్‌లో వివరిస్తారు. ఇలా జరుగుతుందని యేసు క్రీస్తు పుట్టుక ముందే హోషేయ అనే ప్రవక్త క్రీస్తు పూర్వం 750 నుండి 722 సంవత్సరాల మధ్య ప్రవచించారని బైబిల్ పండితుచెప్తారు. ఇందుకు ఆధారంగా హోషేయ 11:1 లో రాసినట్లు నిఇశ్రాయేబాడుగా ఉన్నప్పుడు నేను అతనిని ప్రేమించితిని నా కుమారుని ఈజిప్టులోనుండి పిలిచితిను అన్న వాక్యాన్ని చెప్తారు.ఇలా యేసు క్రీస్తు పుట్టుక సందర్భంగా జరిగిన అంశా, ఆయన కన్నా ముందే చాలా వందల సంవత్సరాల క్రితం అనేక మంది ప్రవక్తముందుగానే రాశారని బైబిల్ పండితుల, క్రైస్తవుల విశ్వాసం. ఇవే కాకుండా యేసు క్రీస్తు జీవితం, మరణం, తిరిగి లేవడం వంటి సంఘటనకూడా ముందుగానే చెప్పబడినట్లు విశ్వసిస్తారు. అందుకు బైబిల్‌లో ఉన్న వాక్యాలను ఆధారాగా చెప్తారు.

## క్రిస్మస్ సంప్రదాయాలు



1. క్రిస్మస్‌కు సంబంధించిన సంప్రదాయాదేశం దేశానికి మారినా, మౌలిక భావం మాత్రం ఒకటే.
2. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనజరుగుతాయి. డిసెంబర్ 24 అర్ధరాత్రి నిర్వహించే మిడ్ నైట్ మాస్ చాలా ప్రసిద్ధి. ఈ ప్రార్థనల్లో శాంతి, ప్రేమ, క్షమాపణలపై సందేశావినిపిస్తాయి.
3. ఇళ్లను దీపా, అలంకరణలతో ఆకర్షణీయంగా చేస్తారు. క్రిస్మస్ ట్రీని అలంకరించడం ముఖ్యమైన సంప్రదాయం. నక్షత్రం, గంట, రంగుల దీపాఈ ట్రీపై ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయి.
4. క్రిస్మస్ కారల్స్ అంటే పాటపాడటం మరో ముఖ్య సంప్రదాయం. ఈ పాటఆనందాన్ని రెట్టింపు చేస్తాయి.
5. బహుమతుఇవ్వడం కూడా క్రిస్మస్‌లో భాగం. ఇది పంచుకోవడం అనే భావానికి ప్రతీక. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఈ బహుమతుల కోసం ఎదురుచూస్తారు.

**క్రిస్మస్ ప్రాముఖ్యత :**
క్రిస్మస్ యొక్క అసలైన అర్థం ప్రేమ. యేసు క్రీస్తు బోధించిన ప్రేమ, క్షమ, త్యాగం అనే విఈ రోజున ప్రత్యేకంగా గుర్తు చేస్తాయి. పేదలకు సహాయం చేయడం, అవసరమైన వారికి అండగా నిలవడం, కుటుంబంతో సమయం గడపడం క్రిస్మస్ యొక్క ముఖ్య ఉద్దేశా. మతపరంగా చూస్తే ఇది దేవుడు మనుషుల కోసం పంపిన రక్షకుని జన్మదినం. సామాజికంగా చూస్తే, ఇది మనసులను కలిపే పండుగ. మతం ఏదైనా సరే, క్రిస్మస్ మనందరికీ మానవత్వాన్ని గుర్తు చేసే రోజు.

**ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ వేడుక**
అమెరికా, యూరప్ దేశాల్లో క్రిస్మస్ భారీ ఉత్సవంగా జరుగుతుంది. వీధుదీపాలతో మెరిసిపోతాయి. ప్రత్యేక మార్కెట్లు, వేడుకజరుగుతాయి. భారతదేశంలో కూడా క్రిస్మస్ ఘనంగా జరుపుకుంటారు. గోవా, కేరళ, చెన్నై, ముంబై వంటి ప్రాంతాల్లో ప్రత్యేక ఆకర్షణ ఉంటుంది. ఇక్కడ క్రిస్మస్ కేక్, అలంకరణ, చర్చిల్లో ప్రార్థనముఖ్యంగా కనిపిస్తాయి.

**క్రిస్మస్ 2025 ప్రత్యేకత**
2025 క్రిస్మస్ సరికొత్త మార్పులతో పాటు సంప్రదాయాల సమ్మేళనంగా ఉండనుంది. డిజిటల్ శుభాకాంక్ష, ఆన్‌లైన్ బహుమతుపెరిగినా, కుటుంబంతో కలిసి గడిపే సమయం విమాత్రం ఇంకా పెరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా శాంతి, ఐక్యత కోసం ప్రార్థనచేసే సందర్భంగా 2025 క్రిస్మస్ నిలవనుంది.

**అలంకరణ**
క్రీస్తు జాడను చూపిన నక్షత్రానికి సూచికగా విశ్వాసుల ఇళ్లు, చర్చిల వద్ద విద్యుద్దీపాలతో ఏర్పాటు చేసిన స్టార్ఇప్పటికే కొత్త కాంతువిరజిమ్ముతున్నాయి. ఆ మహనీయుని బోధను అనుసరించి.. దీన జనులకు కొంత మంది నూతన వస్త్రా, కానుక, ఆహార పదార్థాఅందించేందుకు సిద్ధమవుతున్నారు. క్రీస్తు జననాన్ని వివరిస్తూ సాంస్కృతిక కార్యక్రమానిర్వహించనున్నారు. సామూహికంగా స్తుతి ఆరాధనచేయనున్నారు.

**కేరల్స్**
ఏసుక్రీస్తు జనన వర్తమానాన్ని ప్రకటిస్తూ ఆయా క్రైస్తవ సంఘాల ఆధ్వర్యాన క్రిస్మస్ వేడుకలకు ముందు సంఘ కాపరితో పాటు యువజనురాత్రి వేళ ఇంటింటికీ తిరిగి కేరల్స్ నిర్వహిస్తారు. సంగీత వాయిద్యాలతో క్రీస్తు స్తుతి గీతాఆలపిస్తూ ఆయా ఇళ్లను సందర్శిస్తారు. కేరల్స్ వలన క్రైస్తవుల్లో ప్రేమ, ఐక్యత పెంపొందుతాయి.

**– లిల్లీ పుష్పనాథం – 94407 44878**

## క్రిస్మస్ నుంచి మనం నేర్చుకోవాల్సింది



క్రిస్మస్ ఒక్క రోజుకే పరిమితం కావాల్సిన పండుగ కాదు. ఈ రోజు నేర్పే విసంవత్సరం పొడవునా మన జీవితాల్లో ఉండాలి. ప్రేమగా మాట్లాడటం, సహాయం చేయడం, క్షమించటం ఇవే క్రిస్మస్ అసలైన సందేశం. క్రిస్మస్ 2025 మనకు ఆనందం, ఆశ, మానవత్వం అనే మూడు గొప్ప బహుమతుతీసుకురానుంది. ఈ పండుగ మన జీవితాల్లో వెగునింపాలని ఆశిద్దాం.

## శాంటాక్లాజ్



క్రిస్మస్ సంరంభం ఆరంభమైతే . ఎర్రని రంగు దుస్తు.. తెల్లని పండు జుట్టు, గెడ్డం, మీసాలతో క్రిస్మస్ తాత (శాంటాక్లాజ్) అనేకచోట్ల ప్రత్యక్షమ వుతాడు. అతడిని చూస్తేచా..పిల్లతెగ సంబర పడిపోతూం టారు. ఈ క్రిస్మస్ తాత ఎలా వచ్చాడంటే.. గ్రీకు బిషప్ సెయింట్ నికోలస్ స్ఫూర్తితో శాంటాక్లాజ్ పాత్ర రూపుదిద్దుకుంది. 1823లో అమెరికా, కెనడా, బ్రిటన్ దేశాల్లో శాంటాక్లాజ్ వర్ణనపై రచించినాఏ విజిట్ ఫర్ సెయింట్ నికోలస్ణ కవిత ఆధారంగా థామస్ నేస్ట్ అనే రాజకీయ, వ్యంగ్య చిత్రకారుడు శాంటాక్లాజ్ ఊహాచిత్రం గీశారు. ఈ చిత్రాన్ని కోకాకోలా కంపెనీ తమ ఉత్పత్తుల ప్రచారానికి వినియోగించుకుంది. ఆ క్రమంలో శాంటాక్లాజ్ వస్త్రధారణ ఇప్పుడున్న ఎరుపు, తెపు రంగుల్లోకి మారింది. క్రిస్మస్ రోజు రాత్రి వేళ.. దుప్పులతో నడిచే రథంపై ఆకాశ మార్గాన క్రిస్మస్ తాత వస్తాడని, మంచి ప్రవర్తన ఉన్న పిల్లలకు ఎన్నో బహుమతుతె స్తాడని, చెడు ప్రవర్తన ఉన్న పిల్లలకు బొగ్గు మాత్రమే ఇస్తాడని తల్లిదండ్రుచెబుతూంటారు. దీనిని విశ్వసిస్తూ పిల్లమంచి ప్రవర్తన కనబరుస్తారు. దీనిని గుర్తు చేసేలా క్రిస్మస్ వేడుకల్లో క్రిస్మస్ తాత అలంకరణలో ఓ వ్యక్తి ప్రత్యేక ఆకర్షణగా స్తాడు. క్రీస్తు ప్రేమను ప్రదర్శిస్తూ.. కానుకపంచుతూ పిల్లలను, పెద్దలను అలరిస్తాడు.

## క్రిస్మస్ ట్రీ

ఆధునిక జర్మనీ ఆవిర్భవించాక క్రిస్మస్ ట్రీ ప్రాచుర్యంలోకి వచ్చింది. 16వ శతాబ్దంలో మార్టిన్ ూథర్ మొదటిసారి ఎవర్‌గ్రీన్ అనే చెట్టును కొవ్వొత్తులతో అలంకరించినట్లు చెబుతారు. ట్రీ వర్షిప్ అనేది యూరోపియన్లలో అతి సాధారణం. నిత్య జీవానికి సంకేతంగా క్రిస్మస్ ట్రీని అలంకరిస్తారు. ఈజిప్షియన్లు, చైనీయు, హీబ్రూస్ ఈ ట్రీని అలంకరించేవారు. ఈ సంప్రదాయం 20వ శతాబ్దంలో చర్చిలకు, కాలక్రమేణ అన్ని దేశాలకూ, 1982లో వాటికన్ సిటీలోని కేథలిక్ చర్చిలకు విస్తరించింది. ఈ ట్రీలో త్రికోణ ఆకారంలోని అగ్రభాగం తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ త్రిత్వ ఐక్యరూపానికి ప్రతీకగా చెబుతారు. పైన అలంకరించిన నక్షత్రం క్రీస్తు జననానికి సూచన. అపవాదుని పారదోలేదిగా



# సినిమా

## 'ఈషా' థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ చాలా కాలం వెంటాడుతుంది




సాధారణంగా హారర్ సినిమాలు థియేటర్‌లో ప్రేక్షకులను భయపెడతాయి. కానీ హారర్ కాన్సెప్ట్‌తో చేసిన ఈవెంట్ కూడా అక్కడికి వచ్చిన వారిని భయపెడుతుందని, ఓ హారర్ సినిమా చూసిన ఫీల్ ఉంటుందని మంగళవారం జరిగిన ఈషా హాంటెండ్ నైట్ ఈవెట్ ప్రూవ్ చేసింది. ఈషా చిత్రం ప్రీరిలీజ్ వేడుకలో భాగంగా ఈ కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్‌గా ఈ చిత్రాన్నిడిసెంబరు 25న చిత్రాన్ని థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. అఖిల్‌రాజ్ త్రిగుణ్ హీరో లుగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బాపటేల్ కథానాయిక. సిరి హనుమంతు, బబ్లు, పృథ్వీరాజ్ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని హెచ్‌వీఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఈ నెల 25న చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర హాంటెండ్ నైట్, ప్రీరిలీజ్‌వేడుక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ కథానాయకుడు శ్రీవిష్ణు బిగ్‌టికెట్‌ను లాంచ్‌చేస బిగ్ టికెట్‌ను లాంచ్ చేసి, ప్రేక్షకుని అంగీకార పత్రంపై శ్రీవిష్ణు సైన్ చేశారు. ఈ సందర్భంగా శ్రీ విష్ణు మాట్లాడుతూ '' హారర్ సినిమాలు నాకు పర్సనల్‌గా ఇష్టం. హారర్ సినిమాలు థియేటర్‌లో ఫ్రెండ్స్‌తో చూసినప్పుడు థ్రిల్‌గా ఫీలవుతాను. హారర్ సినిమా ఎక్స్‌పీరియన్స్ చాలా రోజులు గుర్తుండిపోతుంది. ఈ ఈషా సినిమా థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ కూడా చాలా రోజులు అందరిని వెంటాడుతుంది. సో.. అందరూ ఈ సినిమా చూసి అందరూ ఆ ఎక్స్‌పీరియన్స్ పొందగలరు. దర్శకుడు శ్రీనివాస్ మన్నె గారి కథల్లో నావెల్టీ ఉంటుంది. ఆయన కలిసినప్పుడు చాలా కథలు చెబుతుండేవాడు. ఈ కథ కూడా తప్పనిసరిగా నావెల్టీతో పాటు సినిమాలో మంచి ట్విస్టులు ఉండబోతున్నాయి. ఈ సినిమాలో యాక్ట్ చేసిన అందరికి మంచి విజయం వస్తుందని ఆశిస్తున్నాను. మంచి అభిరుచి ఉన్న దామోదర ప్రసాద్ సమర్పకుడిగా ఉండటంతో ఈ సినిమా మీద అందరిలో అంచనాలు ఉంటాయి. ఇక బన్నీవాసు, వంశీ నందిపాటి మంచి టాలెంట్ ఉన్న టీమ్‌తో వాళ్ల ప్లానింగ్‌తో సపోర్ట్ చేస్తున్నారు. కొత్త వాళ్లను ఎంతో ఎంకరైజ్ చేస్తున్నారు. మంచి సినిమాలను మరో స్థాయికి తీసుకవెళతారు. ఈ సిని మాతో వాళ్లు మరో విజయం అందుకుంటారని అనుకుంటున్నాను' అన్నారు.

## 'మన శంకర వర ప్రసాద్ గారు' శరవేగంగా జరుగుతున్న పోస్ట్ ప్రొడక్షన్

'మన శంకర వర ప్రసాద్ గారు' శరవేగంగా జరుగుతున్న పోస్ట్ ప్రొడక్షన్ మెగాస్టార్ చిరంజీవి మాస్-అండ్-ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మన శంకర వర ప్రసాద్‌గారు'. బ్లాక్‌బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రంఅద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్‌తో సంచలనం సృష్టిస్తోంది. విక్టరీ వెంకటేష్ కీలకమైన ప్రత్యేక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌లపై నిర్మాతలు సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తుండగా, శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా పోస్ట్-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. తాజాగా మేకర్స్ సినిమా నుంచి రిలీజ్ చేసిన మెగాస్టార్ చిరంజీవి కొత్త స్టిల్ అదిరిపోయింది. బ్లాక్ సూట్, వైట్ షర్ట్, కళ్లకు డార్క్ గ్లాసెస్‌తో ఒక చేతిలో గన్ పట్టుకుని స్టైలిష్‌గా, పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్న మెగాస్టార్ స్టిల్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇప్పటికే మీసాల పిల్ల, శశిరేఖ పాటలు చార్ట్‌బస్టర్ హిట్స్‌గా సంచలనం సృష్టించాయి. అందరూ ఎంతగానో ఎదురు చూస్తున్న చిరంజీవి, వెంకటేష్ పై చిత్రీకరించిన పాటని రిలీజ్ చేయబోతున్నారు. దీనికి సంబంధించిన అనౌన్స్ మెంట్ త్వరలోనే రాబోతోంది. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీ తం అందిస్తుండగా, సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీని, తమ్మిరాజు ఎడిటింగ్‌ను, ఏఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైన్‌ను చూసుకుంటున్నారు. కథను ఎస్. కృష్ణ, జి. ఆది నారాయణ సంయుక్తంగా రాశారు.



## "రిమెంబర్ ది నేమ్" టీజర్

నేషనల్ క్రష్ రష్మిక లీడ్ రోల్‌లో తెరకెక్కుతున్న ఫీమేల్ -సెంట్రిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మైసా పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. దర్శకుడు రవీంద్ర పుల్లే దర్శకత్వంలో అన్‌ఫార్ములా ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఆకట్టుకున్న టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ల తర్వాత, తాజాగా మేకర్స్ ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. వణుకు పుట్టించే ఈ టీజర్, మైసా పాత్ర డార్క్ అండ్ ఇంటెన్స్ ప్రపంచాన్ని ప్రజెంట్ చేసింది. కథా నాయిక తల్లి గొం తుతో వచ్చే 'నా బిడ్డ ఊపిరి మోయలేక అగ్గే బూడిదైంది. నా బిడ్డను సంపలేక.. ఆఖరికి సావే సచ్చిపోయింది' అనే పవర్ ఫుల్ వాయిస్‌తో టీజర్ మొదలైయింది. ఈ పాత్ర కోసం రష్మిక మం దన్న చేసిన ట్రాన్స్‌ఫర్మేషన్ చూస్తే షాకింగ్‌గా అనిపిస్తుంది. ఇది ఆమె కెరీర్‌లోనే అత్యంత రా అండ్ వైలెంట్ క్యారెక్టర్. రక్తం మరకలతో నిండిన రఫ్ లుక్‌లో మైసా పాత్రలో రష్మిక ఫైర్ లా కనిపించింది. టీజర్ చివర్లో ఆమె చేసే గర్జన, మైసా పాత్రలో దాగున్న ఆగ్రహాన్ని, ఆవే శాన్ని అద్భుతంగా చూపించింది. రవీంద్ర పుల్లే ఈ కథను ఎంతో డెప్త్‌తో, అద్భుతంగా హ్యాండిల్ చేశాడు. కథనం ఎక్కడా రాజీ పడకుండా, పూర్తిగా ఇంటెన్స్‌గా సాగుతుందని టీజర్ స్పష్టంగా చెబుతోంది. ముఖ్యంగా, గోండ్ తెగకు చెందిన శక్తివంతమైన మహిళగా రష్మిక పాత్రను చూపిం చిన విధానం ఇండియన్ సినిమాల్లో అరుదైన, ఫస్ట్-ఆఫ్-ఇట్స్-కైండ్ ప్రయత్నంగా నిలుస్తోంది. ఈ చిత్రంలో ఈశ్వరిరావు, గురు సోమసుందరం, రావు రమేష్ కీలక పాత్రల్లో కనిపిం చనున్నారు. సినిమాటోగ్రాఫర్ శ్రేయాస్ పి కృష్ణ అందించిన విజువల్స్ కథలోని డార్క్ వాతావరణాన్ని ప్రభావవం తంగా చూపిస్తుండగా, జేక్స్ బిజోయ్ ఇచ్చిన పవర్ ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మైసా పాత్రకు మరింత ఎలివేట్ చేసింది.



## యాక్షనర్ సిగ్మా టీజర్

సుబాస్కరన్ లైకా ప్రొడక్షన్స్ మరో ప్రతిష్టాత్మక వెంచర్ సిగ్మాతో రాబోతోంది. ఈ సినిమాతో కోలీవుడ్ సూపర్ స్టార్ దళపతి విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు. సందీప్ కిషన్ హీరో నటిస్తున్న ఈ చిత్రం యాక్షన్-అడ్వెంచర్ కామెడీగా రూపొందుతోంది. ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌కు అద్భుతమై రెస్పాన్స్ వచ్చింది.



ఇప్పుడు మేకర్స్ అదిరిపోయే టీజర్ రిలీజ్ చేశారు. 'మంచోడు.. మహానుభావుడు.. చెడ్డోడు రాక్షసుడు.. చూసే నీ చూపుని బట్టి, ఇప్పుడు ఈ క్షణం నన్ను నేను కాపాడుకోవడానికి ఎలాగైనా మారుతాను' అనే హీరో పవర్ ఫుల్ డైలాగ్‌తో టీజర్ ప్రారంభమవుతుంది. ఈ లైన్ వెంటనే కనెక్ట్ అవుతూ విజిలెంట్ కథని సూచిస్తుంది. దర్శకుడిగా జేసన్ సంజయ్ తొలి అడుగే బలమైన స్టేట్‌మెంట్‌లా కనిపిస్తుంది. స్టైలిష్‌గా, హై-ఆక్టేన్ కట్స్‌తో రూపొందిన ఈ టీజర్‌లో ఆయన కాన్ఫిడెన్స్ స్పష్టంగా కనిపి స్తుంది. ఎస్. తమన్ అందించిన దుమ్మురేపే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ టీజర్‌కు ఎనర్జీ, ఇంటెన్సిటీని మరింత పెంచింది. డైలాగ్స్, విజువల్స్ చూస్తే సిగ్మా పూర్తిగా విజిలెంట్-హీరో జానర్‌తో ఆకట్టుకుంది. ఇది దళపతి విజ య్‌తో అనుసంధానమై ఉన్న స్పేస్ అయినప్పటికీ, జెన్-జీ టచ్‌తో అద్భుతంగా ప్రజెంట్ చేశారు. విజువల్‌గా టీజర్ చాలా రిచ్‌గా, క్లాసీగా ఉంది. సినిమాటో గ్రాఫర్ కృష్ణన్ వసంత్ కెమెరా వర్క్ ప్రతి ఫ్రేమ్‌ను ఎలివేట్ చేస్తూ, సినిమాకు గ్రాండ్ సినీమాటిక్ ఫీల్ ఇస్తుంది. లైకా ప్రొడక్షన్స్ మరోసారి తమ హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో సినిమాను పెద్ద స్థాయిలో ప్రజెంట్ చేసింది. సందీప్ కిషన్ అద్భుతమైన స్క్రీన్ ప్రెజెన్స్‌తో టీజర్ లో అదరగొట్టారు. యాక్షన్, ఇంటెన్సిటీ, ఎనర్జీమూడు అంశాల్లోనూ ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ అదిరిపోతుంది. అంతర్గత సంఘర్షణ, ఆశయం, సహజ స్వభావంతో మలచబడిన పాత్రలో ఆకట్టుకున్నారు. ఇంతకుముందెన్నడూ చూడని హై-ఇంపాక్ట్ యాక్షన్ అవతార్‌లో సుందీప్ కిషన్ రా అగ్రెషన్‌కి స్టైలిష్ స్వాగ్ ని అద్భుతంగా క్యారీ చేశారు.

## వడ్డీ కాంతమ్మగా అక్షర గౌడ

సుడిగాలి సుధీర్ గా అందరికీ సుపరిచితుడైన సుధీర్ ఆనంద్ హీరోగా ప్రసన్న కుమార్ కోట దర్శకత్వం వహిస్తున్న చిత్రం హైలెస్సో. వజ్ర వారాహి సినిమాస్ బ్యానర్‌పై శివ చెర్రీ, రవికిరణ్ నిర్మిస్తున్నారు. ఇది వారి బ్యానర్‌కు ప్రొడక్షన్ నంబర్ 1, సుధీర్ ఆనంద్‌కు హీరోగా ఐదవ చిత్రం. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రంలో కోర్ట్ సినిమాలో తన ఇంటెన్స్ నటనతో ఆకట్టుకున్న శివాజీ విలన్‌గా కనిపించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ కి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ప్రముఖ కన్నడ నటి అక్షర గౌడ ఈ కీలక పాత్రలో కనిపించనున్నారు. అక్షరగౌడకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మేకర్స్ వడ్డీ కాంతమ్మగా ఆమె ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. వడ్డీ కాంతమ్మ గెటప్ లో అక్షరగౌడ లుక్ అందరినీ ఆకట్టుకుంది. ఈ సినిమాలో నటాషా సింగ్, నక్ష శరణ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. మొట్ట రాజేంద్రన్, గెటప్ శ్రీను, బెవర దుహిత శరణ్య ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. యంగ్ అండ్ టాలెంటెడ్ టెక్నికల్ టీమ్ పనిచేస్తోంది. అనుదీప్ దేవ్ సంగీతం అందించగా, సుజాత సిద్ధార్థ్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. ఎడిటర్‌గా చోటా కె ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్ బ్రహ్మ కడలి, చింతా శ్రీనివాస్ రైటర్. హై లెస్సో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో థియేటర్లలో విడుదల కానుంది.



## కపిల్ దేవ్, వీరేంద్ర సెహ్వాగ్, సురేష్ రైనాప్రారంభించిన టాలీవుడ్ ప్రో లీగ్

భారతీయులకు క్రికెట్, సినిమానే ఎంటర్‌టైన్‌మెంట్ అనే విషయం అం దరికి తెలిసిందే. ఈజిరెంటికి విడదీయలేని అనుబంధం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని నటునిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న వంశీ చాగంటి ఈబిజీ గ్రూప్ ఇర్ఫాన్‌ఖాన్, హరితో కలిసి టాలీవుడ్ ప్రో లీగ్‌ను ఏర్పాటు చేయటం జరగింది. హైదరాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో ఎంతో ఘనంగా 'టాలీవుడ్ ప్రో లీగ్' ప్రారంభ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లెజెండరీ క్రికెటర్స్ కపిల్ దేవ్, వీరేంద్ర సెహ్వాగ్, సురేశ్ రైనా హాజరయ్యారు. ఈ సందర్భంగా టాలీవుడ్ ప్రో లీగ్ ఫౌండర్స్‌లో ఒకరైన వంశీ చాగంటి మాట్లాడుతూ"స్టార్స్ మాత్రమే క్రికెట్ ఆడటం ఇప్పటివరకు మనందరం చూశాం. సినిమా పరిశ్రమ 24 శాఖల్లోని పనిచేసే ఎవరైనాసరే వారి పోస్ట్‌లను పక్కనపెట్టి అందరూ కలిసి క్రికెట్ ఆడితే ఎలా ఉంటుంది? అనే ఆలోచన నుండి పుట్టిందే మా ఈ టాలీవుడ్ ప్రో లీగ్. ఒకసారి పోలీస్ డిపార్ట్‌మెంట్ వారితో కలిసి క్రికెట్ ఆడుతున్నప్పుడు ఓపెనర్లుగా పోలీస్ బాస్ సి.వి ఆనంద్‌గారు, కానిస్టేబుల్ లోక్‌న్యాద్ నాయక్‌తో కలిసి బ్యాటింగ్‌కు వచ్చి చక్కటి సమన్వయంతో ఇద్దరు ఎంతో గొప్పగా ఆడారు. ఆరోజు వారి పోస్ట్‌లను పక్కనపెట్టి వారిద్దరు కలిసి ఆడిన క్రికెట్ ఆటే నా మదిలో నిలిచిపోయింది. అప్పుడనిపించింది మన ఇండస్ట్రీలో కూడా అనేక శాఖల్లో పనిచేసే ఎంతోమంది క్రికెట్‌ను బాగా ఆడతారు. వాళ్లందరిని ఒక తాటిపైకి తీసుకువస్తే బావుంటుంది అనే ఐడియాను 'దిల్' రాజుగారికి చెప్పగానే మంచి ఐడియా వంశీ దీన్ని నువ్వు ఎగ్జిక్యూట్ చేయ్ నీ వెనక నేనున్నాను అంటూ అభయమిచ్చారు. రాజు గోహెడ్ అనగానే నేను ఇంకేం ఆలోచించలేదు. వెంటనే ఈ ఐడియాను ఈబిజీ గ్రూప్ యండి ఇర్ఫాన్‌ఖాన్‌గారికి, హరికి చెప్పాను. వాళ్లు మంచి ప్రోగ్రాం అవుతుంది అంటూ ముందుకు వచ్చి ఇంత గొప్ప ప్రోగ్రాం చేయటానికి ఎంతో సహకరించారు. ఫిబ్రవరి 13,14,15, 21,22 తేదిల్లో ఐదురోజుల పాటు జరిగే ఈ క్రికెట్ సమరం ఉప్పల్ స్టేడియంలో జరగనుంది. ఈ పోటీల్లో ఆరు టీమ్‌లు పాల్గొంటాయి. ఆరు టీమ్‌లకు టాలీవుడ్‌లోని ప్రముఖ నిర్మాణ సంస్థలు ఓనర్స్‌గా వ్యవహరిస్తాయి. ఆ నిర్మాతలు ఎవరు అనేది ప్రస్తుతానికి సస్పెన్స్" అన్నారు.




## కుటుంబ కథా చిత్రం "సుమతీ శతకం"



విషన్ మూవీ మేకర్స్ బ్యానర్ పై సాయి సుధాకర్ కొమ్మాలపాటి నిర్మాతగా ఎంఎం నాయుడు రచన దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం సుమతీ శతకం. అమర్దీప్ చౌదరి, శైలి చౌదరి జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో టేస్టీ తేజ, మహేష్ విట్ట, జెడివి ప్రసాద్, ఆకెళ్ళ గోపి కృష్ణ, కిరణ్ విజయ్, మిర్చి కిరణ్, నెల్లూరు నీరజ, మలక్‌పేట్ శైలజ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి సుభాష్ ఆనంద్ సంగీతాన్ని అందించగా నహిద్ మహమ్మద్ ఎడిటింగ్ చేశారు. ఎస్ హలేష్ సినిమాటోగ్రాఫర్‌గా చేశారు. ఫిబ్రవరి 6వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్ర టీజర్ ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ విప్ జివి ఆంజనేయులు చేతుల మీదగా లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమంలో నిర్మాత సుధాకర్ కొమ్మాలపాటి మాట్లాడుతూ... ఈ సినిమా కథ దర్శకుడు మా దగ్గరకు తీసుకొచ్చినప్పుడు కుటుంబంతో కలిసి ఎంటర్‌టైన్ అయ్యే విధంగా అనిపించింది. అమర్‌దీప్ ప్రేక్షకులు ముఖ్యంగా బుల్లితెర ప్రేక్షకులకు బాగా తెలుసు. అలాగే సరదాగా, యాక్టివ్‌గా ఉంటాడు. ఈ తరం రవితేజ గారిలా అనిపిస్తాడు, అందుకే ఈ చిత్రం అమర్ బాగా చేయగలడు అనిపించింది. హీరోయిన్ కోసం ఒక చక్కటి తెలుగుతనం ఉన్న అమ్మాయి కావాలని శైలి గారిని తీసుకున్నాం. అలాగే ఈ చిత్రంలో నటించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరూ చాలా బాగా పని చేశారు. ఫిబ్రవరి 6వ తేదీన సుమతీ శతకం చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మంచి తెలుగుతనం ఉన్న టైటిల్. సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు.

## 'ఫంకీ' తొలి పాట 'ధీరే ధీరే'

వైవిధ్యమైన చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న కథానాయకుడు విశ్వక్ సేన్, హాస్య చిత్రాలకు చిరునామాగా మారిన దర్శకుడు కె.వి. అనుదీప్ కలయికలో వస్తున్న చిత్రం 'ఫంకీ'. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. తాజాగా ఈ చిత్రం నుంచి మొదటి గీతంగా 'ధీరే ధీరే' విడుదలైంది. 'ఫంకీ' చిత్రానికి సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. తొలి పాట 'ధీరే ధీరే'కి అద్భుతమైన సంగీతం అందించి, విడుదలైన తక్షణమే శ్రోతల మనసులో చోటు సంపాదించుకునేలా చేశారు. ఈ మధురమైన పాటను సంజిత్ హెగ్డే, రోహిణి సోరట్ ఆలపించగా, దర్శకుడు కె.వి. అనుదీప్ సాహిత్యం అందించడం విశేషం. వినసొంపుగా ఉన్న ఈ 'ధీరే ధీరే' మెలోడి, వినగానే శ్రోతల అభిమాన గీతంగా మారిపోయేలా ఉంది. విశ్వక్ సేన్, కయాదు లోహార్ జోడి పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చింది. పాటలో కొత్తదనం ఉట్టిపడటమే కాకుండా, యువతకు చేరువయ్యేలా ఉంది. భీమ్స్ సిసిరోలియో శైలి సంగీతానికి శ్రోతలలో ఉండే ఆదరణ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరంలేదు. ఆ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా, ఆయన శైలిలో సాగిన ఈ 'ధీరే ధీరే' పాట తక్షణ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.



## స్ట్రీమింగ్‌కి రెడీ అయిన "సంతాన ప్రాప్తిరస్తు"




విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటించిన "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా ఓటీటీ వేదికలపై ప్రేక్షకులకు మరింత రీచ్ అవుతోంది. ఈ నెల 19వ తేదీ నుంచి అమోజాన్ ప్రైమ్ వీడియో, జియో హాట్ స్టార్ లో ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. ప్రేక్షకాదరణతో జియో హాట్ స్టార్ లో తెలుగు మూవీస్ లో నెం.1 ప్లేస్ లో, అమోజాన్ ప్రైమ్ వీడియోలో టాప్ 10 ఇండియన్ మూవీస్ లో "సంతాన ప్రాప్తిరస్తు" ట్రెండింగ్ అవుతుండటం విశేషం. మంచి కంటెంట్ ఉన్న సినిమాకు థియేటర్స్ లోనే కాదు ఓటీటీల్లోనూ రెస్పాన్స్ బాగుంటుందని చెప్పేందుకు "సంతాన ప్రాప్తిరస్తు" టాప్ లో ట్రెండ్ అవడమే ప్రూఫ్ గా నిలుస్తోంది. వినోదంతో పాటు ఒక మంచి సందేశాన్ని "సంతాన ప్రాప్తిరస్తు" అందించింది. మేల్ ఇన్ ఫెర్టిలిటీ వంటి సెన్సిటివ్ అంశాన్ని ఎంచుకుని ఎలాంటి అసభ్యత లేకుండా ప్రేక్షకులు సకుటుంబంగా చూసేలా ఈ సినిమాను దర్శకుడు సంజీవ్ రెడ్డి రూపొందించడంపై ప్రశంసలు వస్తున్నాయి. 2025లో రిలీజైన మంచి కంటెంట్ ఉన్న చిత్రాల్లో ఒకటిగా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా నిలిచింది. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మించారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి రూపొందించారు. కల్యాణ్ రాఘవ్ డైలాగ్స్, అజయ్ అరసాడ మ్యూజిక్ ఈ సినిమాకు ఆకర్షణగా నిలిచాయి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044